సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 30 | నవంబర్ | 2024 | పేజీలు : 22



## శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

పిడిఎస్ రైస్ ,ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

మహిళలు బాలికల మిస్సింగ్ కేసులో అధికారులు వేగంగా స్పందించాలి

పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



5 లో

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే
# ప్రభుత్వ లక్ష్యం

అప్పుల ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నాం

ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే

జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: మంత్రి దనసరి సీతక్క



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 29 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో ప్రజా ఆకాంక్షను నెరవేర్చడం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన హామీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన మిగతా 2లో..



## నేటి నుండి
# రెండు లక్షల రుణమాఫీ

కలెక్టర్లు అధికారులు హాస్టల్లో తనిఖీలు చేపట్టాలి

ఏదైనా హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అయినట్లయితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాలి

బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో

కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం కార్తీక మాసం ప్రత్యేక పూజలు

## వరి కొయ్యలు
# కాల్చివేత

సారవంతాన్ని కోల్పోతున్న భూములు

సూక్ష్మ పోషకాలు లోపిస్తున్నాయి

7 లో

అవగాహన లేక అన్నదాతలు వరి కొయ్యలు కాల్చివేత





## సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ

కేంద్ర సచివాలయ అధికారులు

7 లో

## సొంత గడ్డకు సేవ చేసే భాగ్యం అదృష్టం

ఐఏఎస్ కు ఎన్నికైన కొయ్యడ ప్రవీణ్ కుమార్

4 లో





5 లో

## ఆటోను ఢీకొట్టిన టాటా ఏసీ వాహనం

దంపతుల మృతి

## దీక్షా దివస్ లో ఉద్యమకారులకు స్థానం ఎక్కడ...!

4లో..

ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

# నేటి నుండి రెండు లక్షల రుణమాఫీ

## కొత్తకొండ కొండ పై మెట్ల నిర్మాణానికి శంకుస్థాపన
## కొత్తకొండ లో నూతనం గా నిర్మించిన పల్లె దవాఖాన
## ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి నవంబర్ 29 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం నందు బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం 7 గంటలకు వీరభద్ర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని సస్యశ్యామలం కావాలని పాడిపంటలు ఆరోగ్యం మంచి నీటి సౌకర్యం అన్ని విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలని లక్ష బిల్వార్చన నిర్వహించారు. తదనంతరం కొత్తకొండ గుట్ట పైకి మెట్ల నిర్మాణం కొరకై శిలాఫలకం ఏర్పాటు చేసి శంకుస్థాపన చేశారు 10 లక్షల రూపాయల నిధులతో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.తదనంతరం కొత్తకొండ లోని నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించి రిబ్బన్ కటింగ్ చేశారు.డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా సరియైన సమయానికి ట్రీట్మెంట్ అందించాలని పొన్నం ప్రభాకర్ తెలిపారు.కొత్తకొండ



గాంధీ చౌక్ వద్దకు కార్యకర్తలు నాయకులు ప్రజలతో కలిసి మార్నింగ్ వాక్ చేశారు తదనంతరం అల్పాహారం సేవించి పాత్రికేయులతో మాట్లాడుతూ మాస శివరాత్రి పురస్కరించుకొని కార్తీక మాస సందర్భంగా వీరభద్ర స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని వ్యవసాయం పరిశ్రమలు వర్షాలు ఆర్థికంగా రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల ప్రయోజనాలు జరగాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాలుగా బాగుండాలని పూజలు చేశానని పేర్కొన్నారు



కేవలం పూజలకే పరిమితం కాకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీకి సంబంధించిన ఒకే ఫ్యామిలీ గ్రూపులుగా ఉండటం వల్ల నాలుగు లక్షల మందికి రుణమాఫీ ఆగిందని 30వ తేదీ నుండి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని రెండు లక్షల పైబడిన వారిని షెడ్యూల్ ఇచ్చి త్వరలో దాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఉచిత బస్సు గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కావచ్చు రేషన్ కార్డుల పంపిణీ జరగ బోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు హాస్టల్లో పిల్లలకి ఈ మధ్యకాలంలో ఫుడ్ పాయిజన్ కావడం జరుగుతుందని దానికోసం ఫుడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అది




మండలాల వారీగా మరియు జిల్లాల వారీగా ఉంటుందని ఏదైనా హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అయినట్లయితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు ప్రభుత్వం తరఫున మెస్ చార్జీలు పెంచడం మౌలిక సదుపాయాలు కల్పించడం ఈజీఎస్ కింద ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే చేసుకోవాలని అధికారులకు సూచించడం జరిగిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.కలెక్టర్లు అధికారులు హాస్టల్లో తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని టిఆర్ఎస్ చేయడం ఆనాడు కెసిఆర్ దీక్షను విరమింప చేసుకుంటే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు కెసిఆర్ కు పాడె కట్టారు వారు ఆత్మ విమర్శ చేసుకోవాలి తెలంగాణ ఎంపీలుగా ఆనాడు మేము కొట్లాడితే ఆరోజు సోనియాగాంధీ తెలంగాణ ప్రజల పట్ల అంకిత భావంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి కృతనిశ్చయులై ఉన్నారు సోనియా గాంధీ పట్ల కృతజ్ఞులై ఉండాలని తెలిపారు.తెలంగాణను అడ్డగోలుగా విభజించారని తలుపులేసి తల్లి బిడ్డల్లాంటి వాళ్ళని విడగొట్టారని బిజెపి పార్టీ ఆరోపిస్తుంటే రాష్ట్ర తెలంగాణ బిజెపి సిగ్గుపడాలని చీము నెత్తురు ఉంటే తెలంగాణ బిజెపి మాట్లాడాలని తెలంగాణకు ఆంధ్ర తో సమానంగా నిధులు ఇవ్వకపోతే ఎందుకు మాట్లాడ లేకపోతున్నారని రాష్ట్ర తెలంగాణ ఎంపీలు కనీసం బాధ్యులుగా ఉండాలని తెలంగాణ నిధుల కోసం ఎందుకు కొట్లాడటం లేదని విమర్శించారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా
## రైతుల శ్రేయస్సు కొరకు పని చేస్తున్న ప్రభుత్వం
### సన్న వడ్ల కు క్వింటాలుకు రూ.500 చొప్పున
### రైతు ఖాతలో జమ చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
### పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి




పరకాల, నవంబర్ 29, సూర్య న్యూస్: రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల శ్రేయస్సు కొరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న సన్న వడ్ల కు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ను రైతుల ఖాతాలో జమ చేసిందని చెప్పారు. ఇది వరకే రుణ మాఫీ చేశామని, ఇంకా వివిధ కారణాల తో రుణ మాఫీ కాకుండా మిగిలిన 4 లక్షల మంది అర్హులైన రైతులను ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిందని వారికి కూడా త్వరలో రుణ మాఫీ చేస్తుందని తెలిపారు. రైతు పంటకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ను కూడా ఈ సంక్రాంతి పండుగ వరకు రైతు ఖాతాల్లో జమ చేస్తారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 28 నుండి 30 వరకు రైతు రైతు పండగ అనే కార్యక్రమం చేపట్టిందని ఈనెల 30న మహబూబ్ నగర్ లో భారీ రైతు బహిరంగ సభ ఉందని తెలిపారు. ప్రభుత్వం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని , ప్రభుత్వ నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ ర్ రావు , పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి రైతుల తరుపున చందుపట్ల రాజిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం డిఎల్ఆర్ గార్డెన్ లో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విజయోత్సవ కార్యక్రమాల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో కూర్కపోయినప్పటికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేస్తూనే ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేకమంది అమరులయ్యారని, తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన లేవనెత్తిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడిన అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి సమ్మక్క సారలమ్మ సన్నిధి నుండి పాదయాత్ర ప్రారంభించిన సమయంలో జిల్లాకు ఇచ్చిన హామీల నెరవేర్చుతున్నారని అన్నారు. ప్రజల కోరిక మేరకు మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కోరడంతోనే కేంద్ర ప్రభుత్వం యూనిస్కో గుర్తింపు పొందిన రామప్పకు 73 కోట్ల రూపాయలు కేటాయించిందని, ఆ నిధులతో రామప్పలో ఐలాండ్ నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవడం కోసమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు విద్యుత్





ఉచితంగా సరఫరా చేయడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందచేయడం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. 25 రోజులలోనే రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, రుణమాఫీ అందని రైతులకు కొద్దిరోజుల్లోనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3 వేల 5 వందల ఇండ్లు కేటాయించిందని, రాష్ట్రంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో 52 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియామకం చేయడం జరిగిందని, ములుగు జిల్లాలోనే 176 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. కొద్ది రోజులలోనే జిల్లా కేంద్రంలో మూడు కోట్ల రూపాయలతో బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించడం జరిగిందని, రానున్న రోజులలో ములుగు మున్సిపాలిటీగా ఏర్పాటు కానున్నదని అన్నారు. జిల్లా అధికారుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. విజయోత్సవ కార్యక్రమంలో అంతడుపుల నాగరాజు కళాబృందం ప్రదర్శించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఆర్డీవో వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తూల రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బాలకిశోర్ ఆర్థిక సహాయం



గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందిన పసుల చంద్ర సమ్మయ్య మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిశోర్ రెడ్డి పంపిన 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి, వీరగోని రాజ్ కుమార్ బాధిత కుటుంబానికి అందచేశారు.కార్యక్రమంలో మాదాసి రాంబాబు, గాడిదల బొందాలు,మర్రి ఎల్లయ్య,తుప్పరి ఉదయ్,కోల కుమారస్వామి, దౌడు బాబు,పొగాకు బిక్షపతి,సునీల్,ఇనుముల ప్రభాకర్, మేకల బాబు,చాపర్తి వరుణ్, రాములు, శ్రీనివాస్, శ్యామ్, శ్రీమన్నారాయణ, యుగంధర్, అశోక్,ప్రకాష్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొమ్మాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ వీరాటి రవీందర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి, గీసుగొండ గ్రామ బిఆర్ఎస్ నాయకులు వటుకుల చంద్రారెడ్డి తండ్రి మల్లారెడ్డి మృతిచెందగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుల పార్థీవ దేహాలను సందర్శించి నివాళులర్పించారు.అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



## గణితంలో రాణిస్తే జీవితంలో

# ఉజ్వల భవిష్యత్తు

### జడ్పీహెచ్ ఎస్ హెచ్ఎం

### దేసు సతీష్ కుమార్ కుమార్

### జడ్పీహెచ్ ఎస్ లో మండల స్థాయి

### గణిత టాలెంట్ టెస్ట్ పోటీలు

గణపురం(రూరల్) నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు జీవితంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ అన్నారు. తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .గణితం మానవుల దైనందిన జీవితంతో ముడిపడి ఉందన్నారు. నిత్య సాధన ద్వారానే గణితంపై విద్యార్థులు పట్టు సాధిస్తారని చెప్పారు. సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగితే లక్ష్యం సాధిస్తారని చెప్పారు. కాగా ఈ పోటీలలో మండలం నుండి మోడల్ స్కూల్, చెల్పూర్, గణపురం, మైలారం జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో గణపురం విద్యార్థి ఎం అనూక్ ప్రథమ స్థానంలో, మోషా చెల్పూర్ ద్వితీయ స్థానంలో, కె. రాంచరణ్ తృతీయ స్థానంలో, మోడల్ స్కూల్ విద్యార్థులు నాగపురి సాయి శివాని, ప్రథమ, ఎం. రజిత ద్వితీయ, సిహెచ్. శ్రీనిధి తృతీయ స్థానాలలో నిలిచారు. వీరంతా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పరికి రమేష్, సదానందం, జ్యోష్న, ప్రవీణ్, మంజుల, రాజ్యలక్ష్మి, భరత్ కుమార్, పోతరాజు శ్రీనివాస్, దేవేందర్, సరిత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## భూ నిర్వాసితులకు కేటాయించిన

# ఇంటి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు సీఎం రేవంత్ రెడ్డి పార్క్ ఆవరణలో వంద గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు ఆవరణలో భూ నిర్వాసితులకు కేటాయించిన100 గజాల ఇంటి స్థలాన్ని.పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించి పలు సూచనలు చేశారు.పార్కు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,పాఠశాల నిర్మాణంకోసం స్థలాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి సత్యపాల్ రెడ్డి,ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్,జోనల్ మేనేజర్,గీసుగొండ తహసిల్దార్ ఎండి.రియజుద్దీన్,ఆర్.ఐ సాంబయ్య తదితరులు ఉన్నారు.

# వ్యాసరచనలో ధర్మారం విద్యార్థికి జిల్లా ప్రథమ స్థానం




గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) :ప్రజా విజయోత్సవ సంబరాలు 2024 లో భాగంగా ఖిలా వరంగల్ మండలంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో ధర్మారం హై స్కూల్ కు చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థి ఎం.అనురుధ్ 'పునరుత్పాదకత వనరులు' అనే అంశంపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య తెలిపారు.కార్యక్రమంలో ధర్మారం హైస్కూలు సైన్స్ టీచర్ ఎం.శ్రీరామ్ రెడ్డి గైడ్ గా వ్యవహరించారని,జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని తెలిపారు.జిల్లాస్థాయి ప్రథమ స్థానాన్ని పొందిన అనురుధ్ డిసెంబర్ మూడో తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలో హైదరాబాద్ లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య,ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థి అనురుధ్ ని అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలో మంచి ప్రతిభను కనబరచాలని వారు ఆకాంక్షించారు.


# కోటగుళ్ళ లో కార్తీక శుక్రవారం సందర్భంగా గోపూజ

### చివరి శుక్రవారం స్వామివారికి

### పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

### భారీగా తరలివచ్చిన భక్తులు





గణపురం (రూరల్) నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి శుక్రవారం సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం చివరి శుక్రవారం గోపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో



భాగంగా గోమాతలను పట్టు వస్త్రాలు పూలమాలతో అలంకరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు హారతి నిర్వహించారు. కార్తీక మాసం చివరి శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.



## విద్యార్థులు తినే భోజనం రుచిగా ఉండాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

### వంటశాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి

### నాణ్యమైన సరుకులనే వినియోగించాలి



జనగామ అర్బన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు తినే భోజనం రుచిగా ఉండాలని, వంటశాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జనగామ మండలం లోని శామీర్ పేట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను, జనగామ మున్సిపాలిటీ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా హాజరు రిజిస్టర్ ని పరిశీలించి పని చేస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.వంట సరుకుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి వంట గదిని సందర్శించి కూరగాయలు, వంట సరుకులను పరిశీలించారు. కోడి గ్రుడ్డు సైజ్ ను పరిశీలించారు.వంట సరుకులను ఎక్కువ కాలం నిల్వ చేయరాదని, తాజా సరుకులనే తెప్పించు కోవాలన్నారు.విద్యార్థుల భోజన శాలను, మరుగుదొడ్ల వినియోగాన్ని పరిశీలించారు. నిరంతరం వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీరు సరఫరాలో జాగ్రత్తలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడిఓ సంపత్ కుమార్, రెసిడెన్షియల్ స్కూల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత గడ్డకు

## సేవ చేసే భాగ్యం అదృష్టం

### ఐఏఎస్ కు ఎన్నికైన కొయ్యడ ప్రవీణ్ కుమార్



రఘునాథపల్లి నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: నిరుపేద తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చుడమే లక్ష్యంగా ఉన్నత చదువులు చదివి ఐఏఎస్ గా ఎన్నికైన కొయ్యడ ప్రణవ్ కుమార్ తనకు జన్మనిచ్చిన తెలంగాణ ప్రాంతానికి సేవలు అందించేందుకు ప్రభుత్వం తనను నియమించినందుకు సంతోషంగా ఉందని ఐఏఎస్ అధికారి ప్రవీణ్ అన్నారు. తన తల్లిదండ్రులైన కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి ఆశయ సాధనకై తాను ఎంతో కష్టపడి ఉన్నత చదువు చదివి దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలో తాను 554 స్థానంలో వచ్చి ఐఏఎస్ సాధించి శిక్షణ పూర్తి చేసి నేడు సొంత రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఆయన వివరించారు. సొంత రాష్ట్రానికి రావడం పట్ల గ్రామ ప్రజలుహర్షం వ్యక్తం చేసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### ఎంజిఎం ఆసుపత్రి ఆవరణ లో అభివృద్ధి పనుల పరిశీలన




వరంగల్ టౌన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరం లో ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎంజిఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



సౌకర్యవంతం గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ లో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గది తోపాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్ లెట్ల ను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్ తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాలసిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, మధ్యాహ్న భోజనం, సీఎం కప్ పై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ప్రభుత్వ లోగో ఏర్పాటు చేసుకోవాలని, అన్ని కార్యాలయాలు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆయా శాఖల వారీగా విజయగాధలను ఇవ్వాలని సూచించారు.అలాగే డిసెంబర్ 7, 8, 9వ తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 11వ తేదీల మండల స్థాయిలో, 16-21 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించాలని, ఆ తదుపరి నెగ్గిన ఆటగాళ్లను రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఈ మేరకు పాఠశాలల పీఈటీల సహకారంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. మండల స్థాయిలో ఆహార భద్రత పర్యవేక్షణ కమిటీలను నియమించామని, ఈ కమిటీలో ఎంఈఓ, పాఠశాల హెడ్ మాస్టర్, ఎంపిడిఓ, తహసీల్దార్ ఉంటారని, వీరు నిత్యం జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించాలన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు అందించే ఆహారం పట్ల



నాణ్యతతో పాటు పరిమాణం కూడా పరీక్షించాలన్నారు. ప్రథమంగా గుడ్లు, పప్పులు, మెనూ ప్రకారం అందించేలా చూడాలన్నారు. వంట గది, వంట పరిసరాలు, భోజన గది పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించేలా చూడాలని, ఎక్కడైనా మరుగుదొడ్లు, మూత్రశాలలు, సెప్టిక్ ట్యాంక్ లు మరమ్మతులకు ఉంటే వాటి పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. మెనూ, స్టాక్ రిజిస్టర్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, సరుకుల విషయంలో ఎంత ఉంది.. ఎంత ఉపయోగించారు.. ఎంత మిగులు ఉంది.. అనే అంశాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓలు, ఏంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ లో ఉద్యమకారులకు స్థానం ఎక్కడ...!

### ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 29 (మేజర్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా జేఏసీల పేరుతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున మోసిన నాయకులను బిఆర్ఎస్ నేతలు పట్టించుకోవడంలేదని విమర్శలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. గతంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అధికారంలోకి తీసుకువచ్చేందుకు తాము ఎన్ని కష్టాలు పడ్డా అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పక్కనపెట్టి పెట్టుబడిదారులను ప్రోత్సహించడం వలన నేడు ప్రభుత్వ పతనానికి కారణమైందని ఉద్యమకారులు వాపోతున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా తమ నేతల్లో మార్పులు రావడం లేదని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమాల పేరుతో ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సభ్యులకు సమయాన్ని సైతం కేటాయించకుండా ఉద్యమానికి ఊపిరిల్లు పోసిన వేలాది మంది ఉద్యమకారులను బిఆర్ఎస్ నేతలు చిన్నచూపు చూపుతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయ.

దీక్ష దివాస్ పేరుతో జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి సైతం కనీసం ఉద్యమకారులను గుర్తించడం లేదని ఉద్యమకారులు వాపోతున్నారు. ఏది ఏమైనా జిల్లా బిఆర్ఎస్ నాయకత్వంలో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఇకనైనా ఆ పార్టీ నేతలు గ్రామస్థాయి నుండి తిరిగి పార్టీ నిర్మాణం చేపట్టకపోతే ఆ పార్టీ ఉనికే జిల్లాలో ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

## కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టండి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు లో చేపట్టాల్సిన పనులను వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పరిశీలించారు. శుక్రవారం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న, చేపట్టాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ గత జూన్ నెలలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ను ముఖ్యమంత్రి సందర్శించి సూచించిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూ నిర్వాసితులకు పట్టా సర్టిఫికెట్ల జారీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యం లో నిర్వాసితుల ప్లాట్లను సందర్శించి వారికి అందజేసే స్థలాలు (ప్లాట్లు) ప్రాంతం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాలకు స్థల పరిశీలన చేసిన తరుణం లో కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో బొల్లికుంట నుండి వచ్చే వరద నీరు సంగెం శాయంపేట శివారు టెక్స్టైల్ పార్క్ మీదుగా నాలా నుండి ఎలుగురు రంగం పేట కు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరకుండా అట్టి నాలాను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.160 కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి కలెక్టర్ పరిశీలించి పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. దక్షిణ కొరియా కు చెందిన యంగ్ వన్ కంపెనీ నిర్వహిస్తున్న పనులను పరిశీలించి కంపెనీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ పాల్గొని వారికి అవసరమగు వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ కు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జోనల్ మేనేజర్ ను ఈ సందర్భం గా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి, ఇరిగేషన్ డిఈఈ సునీత, తహసీల్దార్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థికాభివృద్ధికే ఇందిరా మహిళా శక్తి పథకం

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్: మహిళల ఆర్థికాభివృద్ధికే ఇందిరా మహిళా శక్తి పథకం ఏర్పాటు చేయడం జరుగు తుందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాల యంలో మహిళా సమాఖ్యలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళాశక్తి క్యాం టీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్ లో అల్పాహారం చేసి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా కాంటీన్ నిర్వాహకురాలు అజ్మీర విజయను క్యాంటీన్ ఎలా నడుస్తోంది, రోజుకు ఎన్ని రూపాయలు వస్తున్నా యి, వ్యాపారం అనుకూలంగా ఉందా అని ఆరా తీశారు. అల్పాహారంలో వడ తిన్న జిల్లా కలెక్టర్ బావుంది, రుచిగా ఉందని అభినందించారు. నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తుందని, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి రావాలని ఆకాంక్షించారు. వ్యాపారాభివృద్ధికి ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి, అలాగే ఇతర కార్యక్రమాలు జరిగే సంద ర్భంగా కార్యాలయం ముందు స్టాల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్యాంటీన్ అందరికీ తెలిసేలా పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈఓ రాజేందర్ తదితరులు కలెక్టర్ తో పాటు అల్పాహారం చేశారు.

# శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య : శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెల వారి నేర సమీక్షలో భాగంగా పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టు,రుజువుల సేకరణ, కోర్టులో కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలన్నారు. మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించా లని, అక్రమంగా పిడిఎస్ రైస్, ఇసుకను అక్రమ రవాణాకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు



సమయ స్పూర్తి గా వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాల్సి ఉంటుందని తెలిపారు. తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్ రౌడీ షీట్లు తెరవాలని, రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహ పూర్వకంగా ఉండాలని తెలిపారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్జోన్ డిసిపి రవీందర్తో పాటు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, మధుసూధన్ , దేవేందర్ రెడ్డి, కిషోర్ కుమార్,పార్థసారధి, విజయ్కుమార్, తిరుపతి, భీంశర్మ, సైదులుతో పాటు అన్ని ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.


## బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయినటువంటి కత్తిగూడెం గ్రామం, మంగపేట మండలంకు సంబంధించిన శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక మరియు మొర్రం క్వారీ లేబర్ కాంట్రాక్టు పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్, కత్తిగూడెం గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా, రిజిస్ట్రేషన్ నెం. టిఎంసి/ఎం ఎల్ జి/ డిసిఓ/2021/26 డేట్ ఆఫ్ రిజిస్ట్రేషన్: 16-03-2021 పేరున రిజిస్ట్రేషన్ అయి ఉన్నటువంటి సొసైటీ బైలా బుక్స్, సొసైటీ షేర్ రిజిస్ట్రర్ బుక్స్ , సొసైటీ మినిట్ బుక్స్ , సొసైటీ క్యాష్ బుక్స్, మరియు సొసైటీ ఒరిజినల్ ఆర్ సి సర్టిఫికెట్స్ తీసుకుని డిసిఓ గారి దగ్గరకు ఆడిటింగ్ కోసం ది. 27/11/2024 న హన్మకొండ డిపోకు చెందిన బస్సు నందు రాజుపేట నుండి ములుగుకు మధ్యాహ్నం 1:30 సమయం నందు ప్రయాణం చేస్తూ ఉండగా ఆ బస్సు నందు పోవడం జరిగింది. కావున తెలియజేయునది ఏమనగా అట్టి పుస్తకములకు సంబంధించిన ఫైల్ ఏదైనా దొరికినట్లైతే మీ సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ నందు వాటిని అప్పగించగలరు. ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలో ఫైల్ దొరికినట్లైతే నన్ను గానీ నా క్లయింట్ ను గానీ సంప్రదించ గలరు. మా మొబైల్ నెంబర్లు 9440116171(ఎస్ వి రమణ రెడ్డి అడ్వకేట్), 709310740(పూనెం శ్రావణ్), ఈ నెంబర్ లకు ఫోన్ ద్వారా తెలియజేయగలరని మనవి.

ఎస్.వి రమణారెడ్డి (అడ్వకేట్), మణుగూరు,
భద్రాద్రి కొత్తగూడెం-9440116171


## ఆటోను ఢీకొట్టిన టాటా ఏసీ వాహనం

## దంపతుల మృతి



గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)బతుకు దెరువు కోసం కొత్తగా ఆటో కొనుక్కొన్న వారికి టాటాఎస్ వాహనం మృత్యువు రూపంలో భార్యాభర్తల ప్రాణాలు తీసింది. మండలంలోని కోటగండి కె.ఎం.టి దాబా వద్ద ఈ ఘటన జరిగింది. గీసుగొండ ఎస్ఐ కె.కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కరీమాబాద్ ఉర్సు దర్గాకు చెందిన ఎండి.సుభాన్ తన భార్య సమ్రీన్ తో కలిసి ఆటోలో కొమ్మాల గ్రామంలోని సిఎన్జి గ్యాస్ నింపుకొని వరంగల్ వైపు వెళ్తుండగా నర్సంపేట వైపు నుంచి వస్తున్న టాటా ఎస్ వాహనం ఆటోను ఢీకొనగా ఆటోలో ఉన్న సమ్రీన్ అక్కడికక్కడే మృతి చెందింది.తీవ్రంగా గాయపడిన ఆమె భర్త ఎండి. సుభాన్ ను 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించినట్లు ఎస్.ఐ కుమార్ తెలిపారు.కాగా అజాగ్రత్తగా వాహనం నడిపిన డ్రైవర్ గడ్డం జస్వంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎ.మహేందర్ తెలిపారు.


## బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయినటువంటి రాజుపేట గ్రామం, మంగపేట మండలంకు సంబంధించిన, శ్రీ కాళికాదేవి ట్రైబల్ సాండ్ మరియు మొర్రం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్, రాజుపేట(దేవనగరం) గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా, రిజిస్ట్రేషన్ నెం. టిఎస్/యం యు ఎల్ /యంఏసిఎస్ /2021-2/ డబ్ల్యు ఎస్ డేట్ ఆఫ్ రిజిస్ట్రేషన్: 28-11-2021 పేరున రిజిస్ట్రేషన్ అయి ఉన్నటువంటి సొసైటీ బైలా బుక్స్, సొసైటీ షేర్ రిజిస్ట్రర్ బుక్స్ , సొసైటీ మినిట్ బుక్స్ , సొసైటీ క్యాష్ బుక్స్, మరియు సొసైటీ ఒరిజినల్ పాన్ కార్డు, ఒరిజినల్ టిన్( టి ఐ ఎన్) సొసైటీ ఆర్ సి ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకుని డిసిఓ ఆఫీసర్ గారి దగ్గరకు ఆడిటింగ్ కోసం ది. 27/11/2024 న హన్మకొండ డిపోకు చెందిన బస్సు నందు రాజుపేట నుండి ములుగుకు మధ్యాహ్నం 1:30 సమయం నందు ప్రయాణం చేస్తూ ఉండగా ఆ బస్సు నందు పోవడం జరిగింది. కావున తెలియజేయునది ఏమనగా అట్టి పుస్తకములకు సంబంధించిన ఫైల్ ఏదైనా దొరికినట్లైతే మీ సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ నందు వాటిని అప్పగించగలరు. ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలో ఫైల్ దొరికినట్లైతే నన్ను గానీ నా క్లయింట్ ను గానీ సంప్రదించ గలరు. మా మొబైల్ నెంబర్లు 9440116171(ఎస్ వి రమణ రెడ్డి అడ్వకేట్), 709310740(పూనెం శ్రావణ్), ఈ నెంబర్ లకు ఫోన్ ద్వారా తెలియజేయగలరని మనవి.

ఎస్.వి రమణారెడ్డి (అడ్వకేట్), మణుగూరు,
భద్రాద్రి కొత్తగూడెం-9440116171

# బావి శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

హనుమకొండ, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: నోబెల్ పురస్కార గ్రహీత, ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండలోని సైన్స్ సెంటర్ ను ఆధునికరించడానికి 10 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. త్వరలోనే వాటి పనులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు.కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అలుగు బెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు.సైన్స్ లేకుండా జీవితం లేదన్నారు. సైన్స్ ఫెయిర్ లలో పాల్గొన్న ప్రదర్శనలన్నింటిని టీచర్లు రాసుకొని తమ తమ పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో దేశాల మధ్య ఆర్థిక పరమైన పోటీలకన్నా శాస్త్ర, సాంకేతిక రంగాలలోనే అతి పెద్ద పోటీ నెలకొని ఉందన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అయిన ఏపీజే అబ్దుల్ కలాం ఆశించిన విధంగా విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇన్స్పైర్ కు గాను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ తమలోని సృజనాత్మక ఆలోచనలు, శాస్త్ర సాంకేతిక అంశాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అనేది గొప్ప అవకాశం అన్నారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రాక్టికల్స్ ఎక్కువగా చేస్తే విద్యార్థులకు ఆ సబ్జెక్టు అంతగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద ల్యాబ్ లను అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక స్మార్ట్ టీవీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎక్కువగా ఎక్స్పరిమెంట్ వీడియోలను చూపించాలని ఉపాధ్యాయులకు సూచించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే కోచ్ ఫ్యాక్టరీ

### వరంగల్ ప్రజల చిరకాల స్వప్నం కాజీపేట కు కోచ్ ఫ్యాక్టరీ

### విభజన హామీలపై సమీక్షలో కేంద్రం స్పష్టం చేసింది

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట.నవంబర్29(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాకారం అయిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే కోచ్ ఫ్యాక్టరీ కల నెరవేరిందన్నారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన మాట్లాడుతూ 2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని రైల్వే శాఖ ఉన్నతాధికారులు తెలిపారన్నారు.ఇటీవలే ఢిల్లీలో తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీశారని అన్నారు.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఏనాడు ఢిల్లీ పెద్దలను కలవలేదు.కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో జులై, ఆగస్టు,మార్చిలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విభజన హామీల ప్రకారం కోచ్ ఫ్యాక్టరీ కల నెరవేర్చారని స్పష్టం చేశారు.కోచ్ ఫ్యాక్టరీలతో పాటు విమానాశ్రయం,వెల్నెస్ సెంటర్,గిరిజన యూనివర్సిటీ ఇలా రెండో రాజధానిగా వరంగల్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మీద ఇంత మక్కువ చూపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి,వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య లకు,కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: జిల్లాలోని ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా నమోదు చేయడం, పాడి గేదెలు యూనిట్లు గ్రౌండింగ్, ఇందిరా మహిళా శక్తి కాంటీన్లు నిర్వహణ, స్వయం సహాయక సంఘాలు ద్వారా ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై గ్రామీణాభివృద్ధి శాఖ డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 80 వేలకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. నూటికి నూరు శాతం ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు కావాలని తెలిపారు. ఏదేని ప్రమాదం వాటిల్లితే కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం చేకూరేందుకు వీలుగా ప్రతి ఒక్కరినీ ఇన్సూరెన్సులో నమోదు చేయాలని ఆదేశించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలని సూచించారు. డిఆర్డీఏ ద్వారా 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండాకొనుగోలు చేయాలని తెలిపారు. అనంతరం మొరంచపల్లిలో మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహిస్తున్న మోకిడి రమ, దయ్యాల పద్మలతో కలెక్టర్ ముఖాముఖి అయ్యారు. క్యాంటీన్ నిర్వహణ వల్ల ఖర్చులు పోను ఎంత లాభం వస్తుందని అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు. కలెక్టర్ విజయలక్ష్మి,డిఆర్డిఓ.నరేష్, ఎల్డిఎం తిరుపతి, డిపిఎంలు, ఏపీఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.





# వరి కొయ్యలు కాల్చివేత

### సారవంతాన్ని కోల్పోతున్న భూములు

### సూక్ష్మ పోషకాలు లోపిస్తున్నాయి

### అవగాహన లేక అన్నదాతలు వరి కొయ్యలు కాల్చివేత

### అవగాహన కల్పిస్తామన్న వ్యవసాయ శాఖ అధికారులు



తరిగొప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : నేటి ఆధునిక యుగంలో వరి పంటలను హార్వెస్టర్ సహాయంతో కోసిన తర్వాత వరి కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి దీంతో నాగలి దున్నే సమయంలో అడ్డు తగులు తాయని విషయంతో రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టి పొలంలో ఉన్న గడ్డిని మొత్తం కాల్చి వేస్తున్నారు సారవంతమైన భూమి నిప్పు పెట్టడం వల్ల భూమి లోపల ఉన్న పోషకాలు మొత్తం కోల్పోతాయి దీనివల్ల రైతులు చాలా రకాలుగా నష్టపోతారు దీనికి తోడు పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతో పాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవాలు మరణిస్తాయి సారవంతమైన భూమి మొత్తం ఆ వేడికి దెబ్బ తింటుంది గతంలో వరి పంటను వేసిన రైతులు కొడవళ్ల సహాయంతో వరి మొదల వరకు కోసేవారు దీంతో పశువులు పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడేది రైతులు అలా కోసేందుకే ఇష్టపడేవారు వచ్చిన గడ్డిని కుప్పలు కుప్పలుగా సేకరించి చాలా రోజుల వరకు పశుగ్రాసం కోసం వాడేవారు ఇప్పుడు వచ్చిన ఆధునిక యుగంలో యంత్రాల సహాయంతో పనులు చేయడం వల్ల పశుసంపద కూడా తగ్గిపోయింది దీంతో రైతులు వరి కొయ్యలను విచ్చలవిడిగా కాలుస్తున్నారు

#### వరి కొయ్యలు కాల్చొద్దు

రైతులు తమ పంట పొలంలో ఇష్టం వచ్చినట్టు కొయ్యలు కాల్చడం వల్ల వాతావరణం లో మార్పులు ప్రమాదకర స్థాయికి చేరుతాయని సామాజికవేత్తలు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రైతులకు అవగాహన ఏమి లేకపోవడంతో పంటలకు ఎంతో మేలు చేసే కొయ్యలను దున్నేటప్పుడు అలాగే కలియ దున్నడం వల్ల పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా భూమి కూడా ఆరోగ్యంగా ఉంటుంది , ఆ కొయ్యలు సేంద్రియ ఎరువుగా మారి పంటలను ఆరోగ్యం సహకరిస్తాయి అలాకాకుండా కొయ్యలను కాల్చే సమయంలో భూమి మొత్తం గట్టిపడి పంటలకు మేలు చేసే వానపాములో సూక్ష్మ పోషకాలు లోపిస్తాయి దీంతో వేసిన పంటలు వేరు లోపలికి వెళ్లకపోవడంతో అనేక తెగుళ్ల బారిన పడి రైతుకు నష్టం వాటిల్లుతోంది ఎరువులు వేస్తేనే పంటలు పండుతాయి విధంగా వ్యవసాయ భూములు తయారయ్యాయి విరివిగా ఎరువులు వాడడం వల్ల ఆహారాం మొత్తం చాలావరకు కలుషితమవుతుంది. ఇట్టి విషయంపై తరిగొప్పుల వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించగా అవగాహన లేక రైతులు అలా చేస్తున్నారు త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి వరి కొయ్యలు కాల్చడం వలన వచ్చే నష్టాల పట్ల రైతులకు అవగాహన కల్పిస్తామని వారు తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ




### కేంద్ర సచివాలయ అధికారులు

ఆత్మకూరు ,నవంబర్ 29, (సూర్య న్యూస్): మండలంలోని గ్రామపంచాయతీలను కేంద్ర సచివాలయ అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో శాఖల ద్వారా చేపట్టబడుతున్న కె కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ద్వారా చేపట్టబడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అమలు తీరును పరిశీలించారు . అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు . జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా చేపట్టబడుతున్న కార్యక్రమాలను అధికారుల బృందానికి వివరించారు .తదుపరి తిరుమలగిరిలోని కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖి చర్చించి వారికి రోజువారిగా అందిస్తున్న ఆహారంపై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ రెసిడెన్షియల్ నందు ఎంజీఎంఆర్ఈజీఎస్ ద్వారా నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం ను పరిశీలించినారు. తదుపరి మండల కేంద్రంలోని స్వయం సహాయక బృందాల ద్వారా నిర్వహిస్తున్న ఆత్మకూర్ మెయిన్ రోడ్డు నందు గల ఫుట్వేర్ షాప్ దుకాణం , కిరాణం షాపులను సందర్శించి వాటి ద్వారా వారి యొక్క స్థితిగత





వివరాలను తెలుసుకొన్నారు. తదుపరి ఆత్మకూరు గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీ నందు అమలు జరుగుతున్న సిటిజన్ చార్ట్ ను పరిశీలించారు. ఆత్మకూర్ గ్రామపంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గతంలో పొందిన అవార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచినారు. గూడేపాడు నందు గల అంగన్వాడి కేంద్రం ను సందర్శించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి సంబంధిత అంగన్వాడి టీచర్ ను అడిగి వివరాలు సేకరించినారు. వివిధ శాఖల ద్వారా అమలు చేయుచున్న సంక్షేమ పథకాల తీరులను చూసి సంతృప్తి వ్యక్తం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాస్ రెడ్డి కేంద్ర అధికారుల బృందానికి నాయకత్వం వహించారు. ఈ బృందంలో బసంత్ రంజిత్ సింగ్, రమేష్ దేశ్వాల్, సింహఅగర్వాల్, అనామిక గుప్తా, పంకజ్ కుమార్, సుధీర్ యాదవ్ మరియు వర్షిని ఎనిమిది మందితో బృందాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విమల, ఏపీఓ రాజిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ స్పందన, ధర్మానాయక్ వెటర్నరీ అధికారి సిడిపిఓ ఐసిడిఎస్, సూపర్వైజర్లు, ఇజియస్, ఐకెపి సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు, సంపత్ పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే

## వివరాల నమోదు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా బొల్లి కుంట వాగ్దేవి కళాశాలలో, వరంగల్ మహానగర పాలక సంస్థ ఆవరణలో గల మెప్మా భవనంలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివరాలనుపారదర్శకంగా నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో తప్పులు లేకుండా దరఖాస్తులలోని వివరాలను క్షుణ్ణంగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకొని నమోదు చేయాలని ఆపరేటర్లను సూచించారు. జిల్లాలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయా మండలానికి సంబంధించిన కుటుంబ సర్వే వివరాలు నమోదు చేయడంతో పాటు నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాల్లో, మహానగర పాలక సంస్థ పరిధిలోని వరంగల్ జిల్లాకు సంబంధించిన వివరాలను బొల్లి కుంటలోని వాగ్దేవి కళాశాల, జి డబ్ల్యు ఎం సి లోని మెప్మా భవనం, ఏనుమాముల మార్కెట్ యార్డ్ భవన ప్రాంతాలలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్ , ఉప కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టు



తరిగొప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజునతరిగొప్పుల మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ విద్యార్థులలో గణితం మానసిక చురుకుదనాన్ని సృష్టిస్తుందని,వ్యక్తిలో తార్కిక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని,జీవితాన్ని క్రమబద్ధం చేస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీం దర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జీవితంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలకు తామే స్వయంగా సరైన పరిష్కారం చూపేలా తయారు కావాలని తెలిపారు. తెలుగు మాధ్యమం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్దుల్ నాగారంకు చెందిన పి అరవింద్, ఎం విజయ్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తరిగొప్పులకు చెందిన యం సంతోషిని, ఆంగ్ల మాధ్యమం నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంనకు ఎ వైశాలి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులకు చెందిన పుప్పాల రామ్ చరణ్, కాయిత గణేష్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలంగాణ మ్యాథ్స్ ఫోరం జిల్లా సభ్యులు ఎల్ ఆర్ అనిత, తెలంగాణ మ్యాథ్స్ ఫోరం మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీధర్ రెడ్డి ,పాలేపు విజయ గాదె జోసెఫ్ బేబి, మహ్మద్ ఖాదర్ పాషా, కంబోజు సంధ్యారాణి, విజయ, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి ,నాగవెల్లి అనిత, మారోజు కవిత శ్రీ ,పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గోపగోని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే నా లక్ష్యం

- త్వరలో మారనున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రూపు రేఖలు
- ప్రజలకు అందుబాటులోకి రానున్న మెరుగైన విద్యా, వైద్య సేవలు
- రానున్న 100 పడకల ఆసుపత్రి,ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
- డిసెంబర్ చివరి వారంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు
- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, నవంబర్29,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకంటే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామజిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నిర్మించనున్న 100పడకల అస్పత్రి, జఫర్ గడ్ మండలం కొనాయిచలంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ స్థలాలను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడివో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 100 ఎడకల అస్పత్రి నిర్మాణానికి ఆర్టీసీ కి చెందిన 4ఎకరాల స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. సీఎం ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ స్థలాన్ని అస్పత్రి నిర్మాణానికి బధలయించారని తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అస్పత్రి నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల వసతులు ఉండే విధంగా డిజైన్ చేయాలని, నేషనల్ హైవే నుండి అస్పత్రికి వెళ్లే రోడ్డు, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజి ని దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అస్పత్రి భవన నిర్మాణానికి 45.50కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, వీలైనంత తొందరలో డిజైన్, ఎస్టిమేషన్ పూర్తి చేయాలని డిసెంబర్ 15లోగ టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్

జఫర్ గడ్ మండలం కొనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 21ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక వసతులతో, కార్పొరేట్ స్థాయి హంగులతో ఏర్పాటు కాబోతుందని అన్నారు. 200కోట్ల రూపాయలతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు వివరించారు. స్థలానికి సంబందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, డిజైన్, ల్యాండ్ లేవలింగ్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

### ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్

ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ నిర్మాణానికి 26కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు వచ్చాయని అన్నారు. పాత భవనాల కూల్చివేత, ల్యాండ్ లేవల్, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ వంటి వాటిని కలుపుకొని ఎస్టిమేషన్ చేయాలని అన్నారు. డిసెంబర్ మొదటి వారంలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అయిందని, వచ్చే విద్యా సంవత్సరం నుండే ప్రారంభించాలని తెలిపారు. డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని గుర్తించాలని, అలాగే కళాశాల ఏర్పాటుకు తాత్కాలిక భవనాన్ని సైతం గుర్తించాలని అన్నారు. ప్లైఓవర్ కుడి పక్కన ఉన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి, ఎడమ పక్కన వెటర్నరీ అస్పత్రి నిర్మాణానికి సాధ్యసాధ్యలను పరిశీలించాలని సంబంధిత అధికారులును ఆదేశించారు.

132/33 కెవి సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ డీఈ ఆఫీస్ నిర్మాణం తో పాటు 3సబ్ స్టేషన్ల నిర్మాణానికి సంబందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. విటన్నింటిని డిసెంబర్ చివరి వారం లేదా జనవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. కావున ఆలోపే డిజైన్, ఎస్టిమేషన్, టెండర్లు పూర్తి కావాలని స్పష్టం చేశారు.స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ మరమ్మత్తులు, సిసి లైనింగ్ చేయడానికి ఈ నెల 27వ తేదీన 148.76కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ మెయిన్ కెనాల్ ద్వారా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న కొంత మంది వ్యక్తులు అధికారులను నిందించే ప్రయత్నం చేస్తున్నారని, కలెక్టర్ స్థాయి అధికారులను నిందించడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక వరి ధాన్యం దిగుబడి, ధాన్యం కొనుగోలు జనగామ జిల్లాలో జరిగిందని, కొనుగోలు జరిగిన 3రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, బోనస్ అందించడం కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ పనితీరుకు నిదర్శనమని అభినందించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే అభివృద్ధి పనులకు త్వరితగతిన అనుమతులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నియోజకవర్గ ప్రజలు, అధికారుల సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ఈ సందర్భంగా ఆర్టీసీ గ్రౌండులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ధాన్యం 41 కిలోకంటే ఎక్కువ తూకం వేయవద్దని నిర్వాహకులకు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి వెంటనే తూకం వేసి వారికి కేటాయించిన మిల్లులకు పంపించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు వడ్లకు మద్దతు ధరను ఇస్తూనే సన్నాలకు మద్దతు ధరతో పాటు బోనస్ 500 వందలు ఇస్తుందన్నారు.

బోనస్ బోగస్ కాదని రైతుని ఆదుకుని సార్ధకత అయ్యిందని పేర్కొన్నారు.బోనస్ పైబీఆర్ ఆర్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డివో డి ఎస్ వెంకన్న, తగసిల్దార్ వెంకటేశ్వర్లు, డీపీవో నాగపురి స్వరూప,ఎంపీడీవో విజయశ్రీ, ఆర్అండ్ బిఎస్ఈ బివి రావు, డీఈ రాజేంద్ర, ఏఈ శ్రీశైలం, ఎన్పీడిసిఎల్ డీఈ వై రాంబాబు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, డీఈ రాజగోపాల్, ఏఈ రామకృష్ణారావు,చిల్పూర్ గుట్ట చైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమార స్వామి, మారపాక వసంత్, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీలు గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న,తెల్లాకుల రామకృష్ణ, బూర్ల శంకర్,గాదె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్స్ లో సీఎం కప్-2024 నిర్వహణపై అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ ను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల అనగా డిసెంబర్7, 8 వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండలాల్లో, డిసెంబర్ 16 నుండి 21వ తేదీ వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్, పేరా గేమ్స్, ఖో ఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్ బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నిస్, లాండ్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఆర్చేరి, చెస్, జూడో, బేస్బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్ , కరాటే , టైక్వాండో, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాస్కెట్బాల్, స్విమ్మింగ్, షూటింగ్, స్క్వాష్, బిలియర్స్, షూటింగ్ తదితర క్రీడల్లో షెడ్యూల్ ప్రకారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను భాగ్య స్వాములు చేయాలని, నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలిచేలా చూడాలన్నారు.వరంగల్ లోని ఓ సిటీ స్టేడియం, చింతల్ మైదానంలో, దేశాయిపేట లోని సీకేఎం కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల



అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీసీపీ రవీందర్, డిఎంహెచ్ఓ సాంబశివరావు, డివైఎస్ఓ సత్యవాణి, డిపిఓ కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ స్థల పరిశీలన

### అధికారుల దూషించడం దుర్మార్గమైన చర్య

### నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు అధికారులు సహకరించాలి

జఫర్ గడ్, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని దుర్గా తండా గ్రామ శివారులో కొనాచలం రెవెన్యూ పరిధిలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న స్థలాన్ని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 21ఎకరాల స్థలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను నిర్మించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక వసతులతో, కార్పొరేట్ స్థాయి హంగులతో ఏర్పాటు కాబోతుందని అన్నారు. 200కోట్ల రూపాయలతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెని యల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు వివరించారు. స్థలానికి సంబందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, డిజైన్, ల్యాండ్ లేవలింగ్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ మారమ్మత్తులు, సిసి లైనింగ్ చేయడానికి ఈ నెల 27వ తేదీన 148.76కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ మెయిన్ కెనాల్ ద్వారా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించవచ్చని తెలిపారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న కొంత మంది



వ్యక్తులు అధికారులను నిందించడం చేస్తున్నారని, కలెక్టర్ స్థాయి అధికారులను నిందించడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక వరి ధాన్యం దిగుబడి, ధాన్యం కొనుగోలు జనగామ జిల్లాలో జరిగిందని, కొనుగోలు జరిగిన 3రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, బోనస్ అందించడం కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ పనితీరుకు నిదర్శనమని అభినందించారు. ముఖ్యమంత్రి గారి ప్రత్యేక చొరవతోనే అభివృద్ధి పనులకు త్వరిత గతిన అనుమతులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నియోజకవర్గ ప్రజలు, అధికారుల సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, డీపీవో, ఆర్అండ్ బీ ఎస్ఈ, ఎన్పీడిసిఎల్ డీఈ, పంచాయతీ రాజ్ ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్

### ప్రకటించిన బంగే ఇండియా






హనుమకొండ, నవంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమ ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ నటి కీర్తి సురేష్ను బంగే ఇండియా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఆమె అద్భుతమైన నటనతో దక్షిణ భారతదేశపు ప్రేక్షకులతో లోతైన అనుబంధాన్ని కలిగి ఉంది. భారతీయ గృహాలకు నాణ్యత, పోషణ మరియు రుచిని మిళితం చేసే విశ్వసనీయ వంట నూనెను అందించడానికి ఫియోనా యొక్క మిషన్కు కీర్తి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ దాని అధునాతన విటోప్రొటెక్ట్ ఫార్ములాతో ప్రత్యేకంగా నిలుస్తుంది. సాధారణ పొద్దుతిరుగుడు నూనెలతో పోలిస్తే ఆహారంలో 50 శాతం వరకు ఎక్కువ విటమిన్ బదిలీని అనుమ తిస్తుంది. భోజనం యొక్క పోషక విలువలను పెంచడానికి జాగ్రత్తగా రూ పొందించబడింది. ఈ వినూత్న సూత్రీకరణ రోజువారీ వంటకాలు రుచికర మైనవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనవిగా కూడా ఉంటాయి.ఫియోనా కుటుంబంలో చేరినందుకు తన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, నటి కీర్తి సురేష్ ఇలా అన్నారు మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ యొక్క ముఖంగా నేను థ్రిల్ అయ్యాను. ఫియోనా యొక్క విటోప్రొటెక్ట్ ఫార్ములా పోషకాహారం మరియు రుచి రెండింటినీ నిర్ధారించడం ద్వారా రోజువారీ వంట కోసం ఉత్తమ ఎంపికగా చేస్తుంది. ఫియోనాతో ఈ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను.ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంటూ మిస్టర్. వినయ్ శ్రీవాస్తవ, వైస్ ప్రెసిడెంట్ ,బిజినెస్ హెడ్ బంగే ఇండియా ఇలా అన్నారు. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్కి బ్రాండ్ అంబాసిడర్గా కీర్తి సురేష్ని స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. కీర్తి యొక్క విలువలు మరియు ఆరోగ్యకరమైన జీవనం పట్ల అంకితభావం భారతీయ గృహాలకు పోషకాహారం మరియు నాణ్యమైన వంట పరిష్కారాలను అందించే ఫియోనా యొక్క మిషన్తో సజావుగా సరిపోతాయి. భారతదేశం అంతటా ఆరోగ్యం మరియు అధిక-నాణ్యత గల వంటనూనెల కోసం ఫియోనాను అత్యుత్తమ ఎంపికగా మార్చాలనే మా లక్ష్యం ప్రేక్షకులతో ఆమెకు గల సంబంధాల ద్వారా మరింత ముందుకు సాగుతుంది.ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ విభిన్న వినియోగదారుల అవసరాలను తీర్చడానికి 500 ఎం ఎల్, 1 లీటర్, 5 లీటర్ మరియు 15 లీటరలతో సహా వివిధ ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉంది. కీర్తి సురేష్ దాని అంబాసిడర్గా, ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ భారతదేశం అంతటా వినియోగదారులతో తన సంబంధాన్ని బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉంది. కుటుంబాలు ప్రతిరోజూ మరింత పోషకమైన ఎంపికలను చేయడానికి ప్రేరణనిస్తుంది. బంగే ఇండియా గురించి బంగే ఇండియా అనేది బంగే గ్లోబల్ ఎస్ ఏ లో ఒక భాగం. ఇది 200 సంవత్సరాలకు పైగా ఉన్న గ్లోబల్ అగ్రిబిజినెస్ మరియు ఫుడ్ కంపెనీ. బంగే గ్లోబల్ ఎస్ఏ ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు సేవలందించేందుకు నూనెగింజలు మరియు ధాన్యాలను కొనుగోలు చేస్తుంది, విక్రయిస్తుంది,నిల్వ చేస్తుంది, రవాణా చేస్తుంది. డీలర్లు మరియు వినియోగదారుల కోసం వంటల్లో వినియోగించే అత్యుత్తమ నూనె ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తుంది. ఆహార సంస్థలు ఉపయోగించే పదార్థాలను తయారు చేస్తుంది.

గమనిక: నియంత్రిత పరీక్ష పరిస్థితులలో ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు పొందిన ల్యాబ్ (సెప్టెంబర్ 2019)లో నిర్వహించిన స్వతంత్ర అధ్యయనం ఆధారంగాఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా భారతీయుల కోసం ఐసిఎంఆర్ పోషక అవసరాలు 2020 మార్గదర్శకాలకు అనుగుణంగా సమతుల్య ఆహారం మరియు సాధారణ శారీరక శ్రమను ఫియోనా సిఫార్సు చేస్తోంది. విటమిన్లు -విటమిన్లు మరియు సహజ విటమిన్ ఈ.



# కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించిన అధికారుల బృందం

జఫర్ గడ్, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మండల స్పెషల్ అధికారి రాధా కిషన్, ఎంపీడీవో సుమన్, తాసిల్దార్ శంకరయ్య అధికారుల బృందంతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని కూరగాయలను పప్పు దినుసులను పరిశీలించారు. విద్యార్థుల తో కలిసి భోజనాన్ని చేశారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలోని విద్యార్థులకు కల్పిస్తున్న భోజన సౌకర్యాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు పాల్గొన్నారు.






## వ్యాసరచనలో ధర్మారం విద్యార్థికి జిల్లా ప్రథమ స్థానం

గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) ప్రజా విజయోత్సవ సంబరాలు 2024 లో భాగంగా ఖిలా వరంగల్ మండలంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో ధర్మారం హై స్కూల్ కు చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థి ఎం.అనురుధ్ 'పునరుత్పాదకత వనరులు' అనే అంశంపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య తెలిపారు.కార్యక్రమంలో ధర్మారం హైస్కూలు సైన్స్ టీచర్ ఎం.శ్రీరామ్ రెడ్డి గైడ్ గా వ్యవహరించారని,జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని తెలిపారు.జిల్లాస్థాయి ప్రథమ స్థానాన్ని పొందిన అనురుధ్ డిసెంబర్ మూడో తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలో హైదరాబాద్ లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థి అనురుధ్ ని అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలో మంచి ప్రతిభను కనబరచాలని వారు ఆకాంక్షించారు.

## పోలీస్ కిష్టయ్య వర్ధంతి జయంతులను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్



గణపురం రూరల్ నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మలిదశ తెలంగాణ పోరాట యోధుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి జయంతులను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్రం కోసం డిసెంబర్ 01న ఆత్మ బలిదానం చేసిన తొలి అమరుడు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ తొలి అమరుడిగా ప్రకటించాలని పోలీస్ కిష్టయ్య జయంతి, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన అన్నారు రాష్ట్రంలో తన పేరుతో ఏదైనా ఒక కార్యక్రమానికి శాశ్వతంగా తన పేరు ఉండేలా చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆకుల సుభాష్ ముదిరాజ్ కోరారు.. డిసెంబర్ 01ఆదివారం పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు ప్రతి ముదిరాజ్ సంఘాలు మండలం జిల్లా కేంద్రాలలో ఘనంగా నిర్వహించుకోవాలని సుభాష్ పిలుపునిచ్చారు.

## రేణుక ఎల్లమ్మ తల్లికి అయ్యప్ప స్వాముల పూజలు



గణపురం నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అయ్యప్ప గురు స్వాములు మామిళ్ళ కృష్ణస్వామి గౌడ్, యామా సుధీర్ గురుస్వామి, మోహన్ గురు స్వామిల ఆధ్వర్యంలో కార్తీకమాస ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రం తిరుపతి గౌడ్ స్వామి, తాళ్లపల్లి హర్షవర్ధన్ స్వామి, మార్క సాయి స్వామి, ధనరాజ్ స్వామి, రోహిత్ స్వామి, రాకేశ్ స్వామి, లావుడ్య వినోద్ స్వామి, స్వామి, భాస్కర్ స్వామి, రాజు స్వామి,దూలం శివ స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్ ,ల్యదల్ల సమ్మయ్య గౌడ్, మామిళ్ల వెంకటేశ్వర్లు గౌడ్, మార్క మొగిలి గౌడ్ లు పాల్గొన్నారు.


# రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలి

### భద్రత ప్రమాణాలు పాటించాలి

### జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి

### కేటీకే 8 ఇంక్ లైన్ భూగర్భ గని సందర్శన

గణపురం (రూరల్) నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: రక్షణతో కూడిన ఉత్పత్తిపై కార్మికులు దృష్టి సారించాలని భూపాలపల్లి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కేటీకే 8 ఇంక్ లైన్ భూగర్భ గనిని





సందర్శించారు.ఈ సందర్భంగా గనిలో జరుగుతున్న ఉత్పత్తి, భూగర్భ కార్యకలాపాలు, ఉద్యోగుల పనితీరు భద్రతా ప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్ష అనంతరం స్వయంగా భూగర్భానికి వెళ్లి, అక్కడి పనులను నిశితంగా పరిశీలించారు. భూగర్భంలో ఉద్యోగులతో మాట్లాడి, వారి పనులు, సవాళ్లు, అభిప్రాయాలను వ్యక్తిగతంగా తెలుసుకున్నారు. గనిలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన మార్పులు, భద్రతా వ్యవస్థలు మరింత మెరుగుపరచడంపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, మైన్ మేనేజర్లు భానుప్రసాద్ రాంబాబు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వోదయ సంస్థ సేవలు అభినందనీయం




### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క్షమదేశ్ పాండే

ఆత్మకూరు, నవంబర్ 29, (సూర్య న్యూస్): ఆడపిల్లల రక్షణకు కృషి చేస్తున్న సర్వోదయ సంస్థ సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క్షమదేశ్ పాండే అన్నారు.శుక్రవారం ఉదయం ఆత్మకూరు పి హెచ్ సి లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు లింగాధారిత హింసా నివారణ,సహకరించే వ్యవస్థ ల అనుసంధానం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు.మహిళలకు గ్రామాలలో సమస్యలు వచ్చినప్పుడు తప్పదు అని భరించడం, లేనప్పుడు నిర్ణయాలు తీసుకొవడం అనేది ఉండకూడదు అని అన్నారు. కుటుంబం నుండే ఆడపిల్ల విలువ,రక్షణ తెలియజేయాలని, ఆడ, మగ సమానం అనే భావన తో పిల్లలని పెంచాలి అని అన్నారు. గర్భం అని తెలిసి నప్పటి నుండి ఆడపిల్ల , మగపిల్లాడా అనే ఆలోచన చేసి అప్పటి నుండి తేడా చేస్తూ, పెరిగి పెద్ద అయినాక కుటుంబం లో, సమాజం లో కట్నాలు, ఆంక్షలు పేరు తో వివక్ష కు గురించేస్తున్నారు. ఆడపిల్లలకు, మహిళ లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా నిలబడి సమస్య లలో ఉన్నప్పుడు సహకారం అందిస్తుంది అని అన్నారు. సర్వోదయ సంస్థ గ్రామ కమిటీ లను ఏర్పాటు చేసి మహిళల, ఆడపిల్ల ల రక్షణ కు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.మహిళలకు గ్రామాలలో సమస్యలు వచ్చినప్పుడు తప్పదు అని భరించడం, లేనప్పుడు నిర్ణయాలు తీసుకొవడం అనేది ఉండకూడదు అని అన్నారు. కుటుంబం నుండే ఆడపిల్ల విలువ,రక్షణ తెలియజేయాలని, ఆడ, మగ సమానం అనే భావన తో పిల్లలని పెంచాలి అని అన్నారు. గర్భం అని తెలిసి నప్పటి నుండి ఆడపిల్ల , మగపిల్లాడా అనే ఆలోచన చేసి అప్పటి నుండి తేడా చేస్తూ, పెరిగి పెద్ద అయినాక కుటుంబం లో, సమాజం లో కట్నాలు, ఆంక్షలు పేరు తో వివక్ష కు గురించేస్తున్నారు. ఆడపిల్లలకు, మహిళ లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా నిలబడి సమస్య లలో ఉన్నప్పుడు సహకారం అందిస్తుంది అని అన్నారు. సర్వోదయ సంస్థ గ్రామ కమిటీ లను ఏర్పాటు చేసి మహిళల, ఆడపిల్ల ల రక్షణ కు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.మహిళలకు గ్రామాలలో సమస్యలు వచ్చినప్పుడు తప్పదు అని భరించడం, లేనప్పుడు నిర్ణయాలు తీసుకొవడం అనేది ఉండకూడదు అని అన్నారు. కుటుంబం నుండే ఆడపిల్ల విలువ,రక్షణ తెలియజేయాలని, ఆడ, మగ సమానం అనే భావన తో పిల్లలని పెంచాలి



అని అన్నారు. గర్భం అని తెలిసి నప్పటి నుండి ఆడపిల్ల , మగపిల్లాడా అనే ఆలోచన చేసి అప్పటి నుండి తేడా చేస్తూ, పెరిగి పెద్ద అయినాక కుటుంబం లో, సమాజం లో కట్నాలు, ఆంక్షలు పేరు తో వివక్ష కు గురిచేస్తున్నారు. ఆడపిల్లలకు, మహిళ లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా నిలబడి సమస్య లలో ఉన్నప్పుడు సహకారం అందిస్తుంది అని అన్నారు. సర్వోదయ సంస్థ గ్రామ కమిటీ లను ఏర్పాటు చేసి మహిళల, ఆడపిల్ల ల రక్షణ కు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.హన్మకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డా.అప్పయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నియంత్రణ జరగాలని, ముఖ్యం గా మొదటి సారి ఆడపిల్ల పుట్టి, రెండోసారి గర్భం ధరించిన వారి విషయం లో జాగ్రత్త వహించాలి అని అన్నారు.ఆడపిల్లకు మంచి చదువు, భవిష్యత్ కల్పించి వారి అభివృద్ధికి దోహద పడాలని కోరారు. అబార్షన్ లు చేయించు కోవడంవలన ఆరోగ్యం పై ప్రభావం, కొన్ని పరిస్థితు లలో ప్రాణానికి ప్రమాదం ఉంటుంది అని అన్నారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ (మేటర్నల్ హెల్త్ అండ్ పి సి పి ఏన్ డి టీ )డా నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధారణ అనేది చట్టవిరుద్ధమైన చర్య అని గ్రామాలలో తప్పకుండా తెలియజేయాలని, కొత్త గా పెళ్ళైన జంట లకు, మొదటి సారి ఆడపిల్ల పుట్టిన తల్లి తండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఎమ్ పి డి ఓ శ్రీనివాస్ రెడ్డి,మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి,ఆత్మకూరు, దామెర మండలం కు చెందిన మెడికల్ ఆఫీసర్స్ డా కే.స్పందన,డా. మంజుల, హెల్త్ సూపర్వైజర్ లు, ఏ ఏన్ ఎమ్ లు, ఆశ వర్కర్స్, సర్వో దయ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, ఇందిర, రవీందర్, శ్రీలత, చేరాలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ

# పునఃప్రతిష్టా ప్రారంభోత్సవ వేడుకలు



వర్ధన్నపేట నవంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కిషోర్ శర్మ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణసంఘం అధ్యక్షులు వెన్నంపల్లి జగన్ మోహన్ శర్మ ,అన్నవజ్జల రాంబాబు శర్మ వేదమంత్రాలతో ఆలయ కమిటీ హనుమాన్ భక్తుల మరియు గ్రామస్థుల ఆధ్వర్యంలో పునఃప్రారంభించి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సీతారామ లక్మణ ఆంజనేయసమేత పంచలోహ విగ్రహాలను అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించారు అంజనేయస్వామి వారికి పంచలోహంతొ చేసిన తొడుగు అందజేశారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు త్రిపురారి కిషోర్ శర్మ మాట్లాడుతూ ఈకార్యక్రమానికి గ్రామస్థులు తమకుతోచిన విరాళాలను అందించి కార్యక్ర మాన్ని విజయవంతం చేశారని తెలిపారు.గ్రామంలో స్వామి వారు చాలా రోజులుగా పూజలకు నోచుకోకుండా ఉండడం వల్ల హనుమాన్ భక్తులు కలతచెంది మళ్ళీ దేవాలయం పునఃప్రారంభించాలని గ్రామ ప్రజలతొ మాట్లాడి విరాళాలను సమకూర్చామని తాము అనుకున్నదా నికంటే భక్తులు గ్రామప్రజలు సహకరించారని హనుమాన్ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం భాగంగా వాస్తుపూజ మోగిని పూజ అనంతరం చందన అలంకరణ హోమం పూర్ణాహుతి. రంగనాథ్ ఆర్కెస్ట్రా నర్సంపేట వారిచే భజన కార్యక్రమాలు ఎన్ సి ఎన్ డ్యాన్స్ ఆకాడమి వారిచే నృత్య ప్రదర్శన మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం విరాళాలు ఇచ్చిన సుమారు వందమందికి విరాళాదాతలకు బహుమతులు మరియు శాలువాతొ సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామశివాలయ అర్చకులు ఎస్ పి ప్రవీణ్ హనుమన్ భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.











## టిఆర్ఎస్ పార్టీ చేయాల్సిందిదీక్ష దివాస్ కాదు

# కెసిఆర్ దివాలా దివాస్

### బాలాజీ నాయక్ డిసిసి ఉపాధ్యక్షులు



నెల్లికుదురు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులకు దీక్ష దివాస్ చేయాలని పిలుపునిస్తున్నారని టిఆర్ఎస్ శ్రేణులు చేయాల్సింది దీక్ష దివాస్ కాదని కెసిఆర్ దివాలా దివాస్ అని (కాంగ్రెస్ )డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ఎద్దేవా చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కింది అన్నారు.వేల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి తాగుబోతులను చేసింది కెసిఆర్ అభివృద్ధికి కేటీఆర్ హరీష్ రావు అడ్డుపడుతున్నారని అన్నారు.దీక్షల పేరుతో ఇంకాతెలంగాణ ప్రజలను మభ్య పెట్టాలనిచూస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.ప్రజాసంక్షేమపథకాలతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు.



# ఎస్సీ ఎస్టీలపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు

### తహశీల్దార్ హేమ

చిట్యాల, నవంబర్ 29 మేజర్ న్యూస్: ఎస్సీ ఎస్టీ వర్గాలపై దాడి చేసిన ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నల్లబెల్లి హేమ అన్నారు. మండలంలోని చింతకుంటరామయ్య పల్లి ఎస్సీ కాలని లో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నల్లబెల్లి హేమ మాట్లాడుతూ దళిత గిరిజన వర్గాలపై దాడులు, దౌర్జన్యాలు చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సోదర భావంతో అందరూ కలిసి మెలిసి ఉండాలని రాజ్యాంగ కల్పించిన హక్కులు ప్రకారం స్వేచ్ఛ స్వాతంత్రాలను కలిగుండాలన్నారు. ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న అత్యాచారాలు, అట్రాసిటీ నిర్మూలన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీసు రెవిన్యూ సిబ్బంది గ్రామ కాలని వాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తాహసిల్దార్ గిరిబాబు



తాడ్వాయి నవంబర్ 29 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తాహసిల్దార్ గిరిబాబు అన్నారు.మండలంలోని మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల అలాగే ఊరటంలోని బాలికల పాఠశాలను అస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమాన్ని పిల్లలతో మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల స్టోర్ రూమ్, హాస్టల్ పరిసరాలు, రికార్డులు పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకి పౌష్టిక ఆహారాన్ని అందించాలని పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని అదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సాయిబాబా వార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా విజయోత్సవ ర్యాలీ




## ర్యాలీని ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 29 (మేజర్ న్యూస్): ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ కన్నుల పండుగ కొనసాగింది. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ర్యాలీని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు,






ఆర్డీవో వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డ్వాక్రా మహిళలు, వైద్య శాఖకు చెందిన అధికారులు, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు పొందిన సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా, ప్రభుత్వ కళాశాల నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాకారులు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కళా ప్రదర్శన చేయడం పలువురిని ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ శాఖల చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ప్రజా పాలన కళజాత

కాటారం, నవంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు 2024లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం శుక్రవారం ప్రజా పాలన కళయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా చింతకాని గ్రామం, మండల కేంద్రంలోని అంబేద్కర్ అంబేద్కర్ కూడలిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పాటలతో ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఓనపాకల కుమార్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్, చీకట్ల శంకర్, చినుముల మధుబాబు, సెగ్గం శిరీష, జాడి సుమలత, పులి రాధిక, కాసా స్వాతి, గడ్డం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 10వ పరీక్షల ఫీజు డిసెంబర్

## 5 వరకు గడువు పొడిగింపు

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

భూపాలపల్లి రూరల్ నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మార్చి-2025 లో జరిగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ / సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా డిసెంబర్ 5వ తేదీ లోగా పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలిపారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 12వ తేదీ వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 19వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 30వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించలని వారు తెలిపారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు తో పాటు 60 రూపాయలు అధనంగా కట్టాల్సి ఉంటుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సంబంధితబి ఠీఠీఠీ.ఛ్చ్ఛ్ప్ఝ్బ్ఛ్చ్చ్.జౌఠి.జీ వెబ్సైట్ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయగలరని అన్నారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపాలి



నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

ప్రజలతో సంబంధాలు మెరుగుపరచుకోవాలి

సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

గ్రామాలను తరచూ సందర్శించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరె

గణపురం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



గణపురం, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపాలను భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు. శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా విధులు నిర్వర్తించాలని పెండింగ్ లో ఉన్న కేసులు, విధుల నిర్వహణ, పరిష్కారం, పోలీస్ స్టేషన్ లోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు నియంత్రణకు సంబంధించిన చర్యల పై స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పెండింగ్ కేసులు, రికార్డులు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్, లాకప్ రూం వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై



ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. దొంగతనాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మండలంలో ఎక్కువ మొత్తంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఎస్పి కిరణ్ ఖరే ఆదేశించారు.

### డిసిసి బ్యాంకును పరిశీలించిన ఎస్పీ

ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మండల కేంద్రంలోని డిసిసి బ్యాంక్ లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, సీసీ కెమెరాల పనితీరు, బ్యాంకుకు సంబందించిన భద్రతా ఏర్పాట్లపై , బ్యాంక్ అధికారులకు సూచన చేశారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్ రావు, చిట్యాల సీఐ డి మల్లేశ్ ఎస్ఐ రేఖ అశోక్ సీసీ ఫసియుద్దిన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పలువురికి మార్గదర్శకులు ఓలం బుచ్చిలింగం,సువర్ణ దంపతులు

### పేద యువతి వివాహానికి

### రూ. 25 వేలు ఆర్థిక సహాయం



కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ కు చెందిన నిరుపేద ముస్లిం యువతి వివాహానికి ప్రముఖ వ్యాపారవేత్త ఓలం బుచ్చిలింగం,సువర్ణ దంపతులు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి పలువురికి మార్గదర్శకంగా నిలిచారు.అనారోగ్యంతో మృతి చెందిన మేస్త్రీ ఎస్కె నజీర్,ఖతీజ దంపతుల కుమార్తె రిజ్వాన వివాహం ఈనెల 30న ఖమ్మం పట్టణానికి చెందిన నబీ సాహెబ్ తో జరగనుంది. తండ్రి చనిపోయి నిరుపేద కుటుంబానికి చెందిన రిజ్వాన వివాహం చేయడానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఓలం బుచ్చిలింగం సువర్ణ దంపతులు 25వేల రూపాయలను అందజేయడానికి ముందుకు వచ్చారు.ఓలం బుచ్చి లింగం 75వ, జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఈ మేరకు రిజ్వానాకు 25 వేల రూపాయలతో పాటు నూతన వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓలం శ్రీనివాస్ రజిత దంపతులు, టీయూ డబ్ల్యుజే(ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి సంపత్ కుమార్,ఇస్లావత్ రాజు పాల్గొన్నారు.

## చెకుముకిలో రాష్టస్థాయికి ఎంపికైన శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు




కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.గురువారం మహబూబాబాద్ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రైవేటు పాఠశాలల విభాగంలో జిల్లా నుంచి పాఠశాలకు చెందిన అర్షియా, ఓం సాయి, లోకేష్ లు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

### నల్ల రిబ్బన్లు ధరించిసమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని,సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కేసముద్రం మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు శుక్రవారం బోధన విరామ సమయంలో నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే సమ్మెకు వెళ్లి హక్కులను సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్, తెలంగాణ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బిక్షపతి, సిఆర్పిలు



ఇస్సంపల్లి ఉదయ్, చీర మురళి, నేరెళ్ల పద్మ, బండారు స్వాతి, ఐ.ఇ.ఆర్పిలు వరయోగుల వెంకటరమణ, పత్తిపాక ఉపేందర్ పాల్గొన్నారు.

## కంటాయపాలెం లైన్మెన్ పొంతన లేని సమాధానంతో కస్న తండా రైతుల ఇబ్బందులు





### జంపర్ తెగిపోయి విద్యుత్ లేక నార్లు ఎండిపోయి నష్టపోతున్న రైతులు

### జంపర్ కనెక్షన్ ఇచ్చి మాకు విద్యుత్ సరఫరా చేయాలని కస్న తండ రైతుల వేడుకోలు

తొర్రూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామం కస్నా తండా శివారులో జంపర్ తెగిపోయి 15 రోజులు దాటుతున్నప్పటికీ కంటాయపాలెం లైన్మెన్ నిర్లక్ష్యంతో... ఫోన్ చేస్తే పొంతనలేని సమాధానాలతో కాలం వెళ్లబుచ్చడం తప్ప కనెక్షన్ ఇవ్వకపోవడంతో నార్లు ఎండిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. తండా శివారులోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద 15 నుండి 20 ఎకరాల సాగుభమి ఉందని వరి కోసిన తర్వాత నాలుగు రోజుల క్రితం నార్లు పోసి విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటర్లు నడవక నీరు అందక ఎండిపోతుందని... మళ్లీ విత్తనపు వడ్లకే 30 వేల రూపాయల పెట్టుబడి పెట్టి నష్టపోవడమే కాకుండా మళ్లీ 30 వేల రూపాయలు పెట్టి విత్తనపు వడ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న లైన్మన్, అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై స్థానిక విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి కి ఫోన్ చేసి కంటాయపాలెం లైన్మెన్ రైతులతో పొంతన లేని సమాధానం




చెప్పటకే కాకుండా నీకు పై అధికారులు బాగా తెలుసు కదా వాళ్లతో చేయించుకో అని అంటున్నాడని ఈ విషయంపై మీ వివరణ కోరగా అలాంటిది ఏమీ ఉండదు నేను చెబుతానని చెప్పి శుక్రవారం సాయంత్రం 6 గంటలు దాటినా కూడా స్పందించకుండా కనీసం కనెక్షన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు కూడా కనిపించలేదు. ఇప్పటికైనా విద్యుత్ జిల్లా ఉన్నతాధికారులైన స్పందించి కంటాయపాలెం గ్రామంలోని కస్నతండ రైతులు ఇబ్బందులు పడకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టి నిర్లక్ష్యం వహిస్తున్న లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరసింహ, మురళి, దేవేందర్ భాస్కర్, కమల తదితరులు ఉన్నారు.

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేను ధర్మారావు

కాజీపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మీడియా పాయింట్ లో బిజెపి శ్రేణులు విలేకరుల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం మాజీ కార్పొరేటర్ రామలింగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట్లాడే అర్హత లేదు అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పీవీ నరసింహారావు ప్రధాని గా ఉన్నప్పుడు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట నుంచి వెళ్ళిపోయింది. వరంగల్ పార్లమెంట్ నుండి జంగారెడ్డి ఎంపీగా గెలవడం. ప్రజలు జంగారెడ్డి ని గెలిపియడం వల్ల ఇక్కడ ఉన్న కోచ్ ఫ్యాక్టరీ వెయ్యమని కాంగ్రెస్ పార్టీ చెప్పడం జరిగింది. అదేవిధంగా ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కోచ్ ఫ్యాక్టరీ కాజీపేట డివిజన్గా చేస్తామని హామీలిచ్చి, రాష్ట్రంలో కేంద్రంలో అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరోజు చేయలేదు. ఈరోజు మేం తెచ్చాం అనడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. ఈరోజు మన భారత ప్రధాని నరేంద్ర మోడీ మన వరంగల్ కు కోచ్ ఫ్యాక్టరీని కాజీపేట ను డివిజన్ గా చేయడం వరంగల్ ప్రజలకు కాజీపేట ప్రజలకు చెప్పడం జరిగింది. వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు ధర్మారావు మాట్లాడుతూ కాజీపేట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం సేకరించి అది త్వరగా దాన్ని సేకరిస్తే 100 రోజులలో కేంద్రాన్ని ఒప్పించి కేంద్ర మినిస్టర్ తో మాట్లాడి ని వరంగల్ విమానాశ్రయాన్ని 100 రోజులలో శంకుస్థాపన జరుపుకునేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే,




కంటెస్టెంట్ ఎమ్.పి కాండిడేట్ ఆరురి రమేష్, వండాల వెంకట నారాయణ, మాజీ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ రంజిత్, బండ ప్రభాకర్, దేవేందర్ రెడ్డి, చైర్మన్ జిల్లా ఉపాధ్యక్షులు సుధా నర్సింగ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నల్లగిరి రామలింగం, అధికార ప్రతినిధి చాంద్ పాషా, జిల్లా వెంకట్రావు, కొత్త రవి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఉడతల బాబు, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, మహేందర్, స్వామి, శ్రవణ్ యాదవ్, కేదారి యాదవ్, ఎండి అలీమ్, మహేందర్, నాయిని కుమార్, బిల్లా యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




**ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలో పీఏసీఎస్ కేసముద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు, మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేదలందరికీ జనవరి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ సైతం ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు

. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేసిందని, రానున్న రోజులలో మరో 13 వేల కోట్ల రూపాయలు కేటాయించి రుణమాఫీ కాని రైతులకు మాఫీ చేస్తుందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,దన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,మాజీ సర్పంచ్ బండారు దయాకర్,మాజీ జెడ్పీటీసీ సభ్యులు బండారి వెంకన్న,మండల తహసీల్దార్ ఎర్రయ్య, ఎంపీడీఓ క్రాంతి, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, సొసైటీ సీఈఓ వెంకటాచలం, ఏఈఓ లావణ్య తో పాటు పలువురు పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్





**-సన్నా మరియు దొడ్డు రకాలు**

**-వేరువేరుగా కొనుగోలు చేయాలి**

**- రైతులకు అన్ని రకాల సూచనలు చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్**

బయ్యారం నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, బయ్యారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సూచనలు ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, మ్యాచ్చుర్ వచ్చిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నరకం, దొడ్డు రకం, వేరువేరుగా విభజించి కొనుగోలు చేయాలని, కేంద్రంలో మౌలిక వసతులు టాయిలెట్స్, విద్యుత్, సరఫరా రైతులకు త్రాగునీరు అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, తరలించే క్రమంలో లారీలను హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. గన్ని సంచులు, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రైతు యొక్క వివరాలు ఓపి ఎంఎస్ ఆన్లైన్ విధానంలో ఎంట్రీ చేయాలని, తద్వారా రైతులకు వెంటనే డబ్బులు పడే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు అందించే సేవలలో ఎలాంటి ఇబ్బందులు కలిగే కలిగించకుండా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు..

# కమలాపూర్ వాసికి అరుదైన గౌరవం

కమలాపూర్ నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రగతి యువజన సంక్షేమ సంఘం సభ్యుడు పెరుమాండ్ల రాజేష్ కుమార్ ను రాష్ట్ర స్కేటింగ్ బృందానికి మేనేజర్ గా హైదారాబాద్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నియమించింది. డిసెంబర్ 5 నుండి 15 వరకు మైసూర్ లో ఆర్ఎస్ఎఫ్ఐ నిర్వహించే 62వ జాతీయ స్కెటింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బృందానికి పెరుమాండ్ల రాజేష్ కుమార్ అధ్యక్షత వహిస్తున్నాడని రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ వెలువడించింది. రాజేష్ కుమార్ నియామకం పట్ల



ప్రగతి యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పబ్బు సతీష్, అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పబ్బు అశోక్, ప్రగతి యువజన సంక్షేమ సంఘం గౌరవ, మాజీ అధ్యక్షులు బాలసాని దేవేందర్ గౌడ్, మంద రాజేష్ కుమార్, ఈటల రమేష్, జక్కు కృష్ణమూర్తి, పచ్చిమట్ల కుమారస్వామి, కునూరి శ్రీనివాస్, తాళ్ళ నవీన్, పబ్బు లక్ష్మణ్, మెడిపెల్లి రాజు, ఓదెలు, రాజు, కుమార్, ముఖేష్, ఓంకేశ్, యూత్ సభ్యులు, కమలాపూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు గణిత భావనాలు పెంపొందించుకోవాలి

**- మండల విద్యాశాఖ అధికారి జి అనితా దేవి**



మరిపెడ,నవంబర్ 29,మేజర్ న్యూస్(సూర్య):గణితం అనేది మన రోజువారీ జీవితంలో చాలా ముఖ్యమైన విషయమని,గణితం ఉపయోగించి మనం చాలా విషయాలను చేయవచ్చని గణిత ఫోరం మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్విజ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మరిపెడ మండల విద్యాశాఖ అధికారిని గాదె అనితదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణితం ఉపయోగించి మనం ఆర్థిక లెక్కలను ఆదాయాన్ని, ఖర్చులను లెక్కించవచ్చని, శాస్త్రీయ పరిశోధనలను చేయడానికి,డేటాను విశ్లేషించడానికి,గ్రాఫ్‌లను గీయడానికి గణితాన్ని ఉపయోగించవచ్చని, ఇంజనీరింగ్ పనులను చేయడానికి,భవనాలను నిర్మించడానికి గణితం ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా క్విజ్ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. డిసెంబర్ 13న జరిగే జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ అనంతరావు గణిత ఫోరం మండల కార్యదర్శి యాకయ్య,కోశాధికారి పవన్,దత్తప్రసాద్,బాబురావు,ప్రసాద్ రావు, వెంకటయ్య,రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



కాజీపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం 64వ డివిజన్ మడికొండ గ్రామంలో వేణుగోపాల స్వామి గుడి దగ్గరి నుంచి పోచమ్మగుడి వరకు సుమారు రూ. 37.5లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కరం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాసరెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, మహిళ మండల అధ్యక్షురాలు నీలం రజిని నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ ను విజయవంతం చేయండి

### - మరిపెడ ఏవో వీరా సింగ్



మరిపెడ,నవంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య):నేడు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమం లైవ్ ప్రోగ్రాం గిరిపురం రైతు వేదికలో రైతు సోదరులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారాజరుగుతుందని మరిపెడ వ్యవసాయ శాఖ అధికారి వీరా సింగ్ అన్నారు.ఈ సందర్భంగా మరిపెడ మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు

## ప్రతీ ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి



మరిపెడ,నవంబర్ 29,మేజర్ న్యూస్(సూర్య):మనిషి జీవితంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా అవసరంగా మారిపోయిందని,దానిపై ప్రతీ ఒక్కరికి అవగాహన, పరిజ్ఞానం ఉండాలని ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ ఫక్రుద్దీన్ అన్నారు.శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలో కంప్యూటర్ ఇనిస్ట్యూట్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇనిస్ట్యూట్ లో ఎంఎస్ ఆఫీస్,డిసిఏ,పిజి డీసీఏ,డిటిపి,హార్డ్ వెర్ కోర్సులను అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఇనిస్ట్యూట్ నిర్వాహకులు సతీష్ మాట్లాడుతూ ఈరోజుల్లో ప్రతిపని టెక్నాలజీ తో ముడిపడి ఉండడం తో ప్రతివారు టెక్నాలజీని అందిపుచుకోవాల్సిన ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఇనిస్ట్యూట్ ని ప్రారంభించామని తెలిపారు.ఈ ఆవకాశాన్ని మరిపెడ పరిసర ప్రాంత విద్యార్థులు,గృహిణులు అందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి,సురేష్,సల్మాన్,మంగిలాల్,రవి సత్యనారాయణ గార్లు పాల్గొన్నారు

## కోనో కార్పస్ మొక్కల తొలగింపు



మరిపెడ,నవంబర్ 29,మేజర్ న్యూస్(సూర్య):మున్సిపల్ కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్ లో శుక్రవారం విషపూరిత మొక్కలైన కోనో కార్పస్ మొక్కలను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అక్తర్ తోడ్పాటుతో ఎస్ఆర్ కె ఫౌన్డేషన్ ఆధ్వర్యంలో మొక్కలను తొలగించారు.పర్యావరణం దెబ్బతీసి పలు అనారోగ్యాలు కలుగ చేసే ఈ మొక్కల తో పెను ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాలను దృష్టి లో ఉంచుకుని మొక్కలు తీసివేయటం జరిగిందని తెలిపారు.

# పేద ప్రజల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



## ప్రజా ప్రభుత్వం లో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన

## పాలకుర్తి ఎంమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, మరియు పట్టణం, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 163 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 56,లక్షల 42, వేల 500 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు పంపించేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల .యశశ్విని రెడ్డీ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు.. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు, నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారుసంక్షేమపథకాలు,అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా,తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు..ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి వెంట.. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు .కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు..

# కల్వాల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ





కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం కల్వాల గ్రామంలోని టీఎస్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శుక్రవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలి ప్రిన్సిపాల్ ను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,పీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు సాయిలు కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరామర్శ

### సమ్మయ్య గౌడ్ సేవలు అభినందనీయం

### బత్తుల నరేష్

### మృతుని కుటుంబానికి 100 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత



కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన పందుల సాయిలు గత 30 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు,సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం మృతుడు సాయిలు భార్య ఉప్పలమ్మ,కుమార్తెలు కనక లక్ష్మి శాంతమ్మ, ఎల్లమ్మ, దేవమ్మ లను పరామర్శించి సాయిలు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం సమ్మి గాడ్ ఫౌండేషన్ తరపున మృతుని కుటుంబానికి 100 కిలోల బియ్యం నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా యువ నాయకులు బత్తుల నరేష్ మాట్లాడుతూ సమ్మయ్య గౌడ్ బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు ఆశాజ్యోతి గా కులమతాల కతీతంగా, రాజకీయాల కతీతంగా పేద కుటుంబా లకు ఆపద్బాంధవుడిగా అండగా ఉంటూ వారికి సహాయం అందిస్తున్న సమ్మయ్య గౌడ్ మంచి తనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, బబ్బురు ఉప్పలయ్య, మోడం రాజు,ఎస్కే జాని,వెలుగొండ కరుణాకర్ బిర్రు సుదర్శన్,గుండాల కృష్ణస్వామి,మచ్చ భద్రయ్య,ఎండి సైదులు, గంధం వెంకన్న, గంధసిరి యాదగిరి, వేల్పుగొండ అశోక్, వేముల నవీన్, లాజరు, గుర్రాల భద్రయ్య, గంధం సంతోష్,శ్రీనివాస్, కాటయ్య,సురేష్, యాకయ్య,కంచ కటయ్య, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టు



తరిగొప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజునతరిగొప్పుల మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మాట్లాడుతూ విద్యార్థులలో గణితం మానసిక చురుకుదనాన్ని సృష్టిస్తుందని,వ్యక్తిలో తార్కిక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని, జీవితాన్ని క్రమబద్ధం చేస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్‌హొ మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని,జీవితంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలకు తామే స్వయంగా సరైన పరిష్కారం చూపేలా తయారు కావాలని తెలిపారు. తెలుగు మాధ్యమం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అబ్దుల్ నాగారంకు చెందిన పి అరవింద్, ఎం విజయ్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తరిగొప్పులకు చెందిన యం సంతోషిని, ఆంగ్ల మాధ్యమం నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంనకు ఎ వైశాలి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులకు చెందిన పుప్పాల రామ్ చరణ్, కాయిత గణేష్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెలంగాణ మ్యాథ్స్ ఫోరం జిల్లా సభ్యులు ఎల్ ఆర్ అనిత, తెలంగాణ మ్యాథ్స్ ఫోరం మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీధర్ రెడ్డి ,పాలేపు విజయ గాదె జోసెఫ్ బేబి, మహ్మద్ ఖాదర్ పాషా, కంబోజు సంధ్యారాణి, విజయ, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి ,నాగవెల్లి అనిత, మారోజు కవిత శ్రీ ,పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గోపగోని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

### చేరాలు పార్థివ దేహానికి ఘన నివాళులు



పరకాల రూరల్ నవంబర్ 29 మేజర్ న్యూస్:పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడిమె రాజయ్య వారి మామ నీలం చేరాలు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. శుక్రవారం వారి స్వగ్రామం పోచారం లో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి. బొమ్మ కంటి రుద్రమదేవి చంద్రమౌళి .నల్లెల్ల కుమారస్వామి. చేరాలు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

### జిల్లాస్థాయి క్విజ్ టాలెంట్ టెస్ట్ పోటీలో చిట్యాల విద్యార్థుల ప్రభంజనం



పెద్ద వంగర నవంబర్ 29సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 28 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ మరియు క్విజ్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చిట్యాల విద్యార్థులైన ఆర్ లోకేష్ మరియు ఆర్ రవి కీర్తన్ మరియు వి వర్షిత్ ప్రథమ స్థానంలో నిలిచారు.డిసెంబర్ నెలలో 14 ,15లో జన విజ్ఞాన వేదిక నిర్వహించే రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ మరియు క్విజ్ కార్యక్రమాలకు ఎంపిక కావడం జరిగింది .జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఆరోజు విజయకుమార్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

### కల్వల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్




కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని టీఎస్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శుక్రవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలి ప్రిన్సిపాల్ ను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,పీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### జంపాల యాకయ్యకు నివాళులు

### వారి కుటుంబానికి ఆర్థిక సహాయం

### - పిఎసిఎస్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల నవంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య):పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ తనకంటూ ఒక మంచి పేరు ప్రజలలో ప్రత్యేక గుర్తింపు పొందుతూ ముందుకు సాగుతున్న దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. అందులో భాగంగానే శుక్రవారం దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన జంపాల యాకయ్య అనారోగ్య కారణంతో మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నూరు రాంబాబు నాయకులు పెద్ది శ్రీను చిరునాగు ఐలయ్య కౌడగాని సోమనర్సయ్య పంతం రవి మాసంపల్లి మహేందర్ రంగు శ్రీను పెద్ది రమేష్ కాసాని యాదగిరి ఇంగే బిక్షం గుమ్మడిపల్లి యాదగిరి హసనాల కౌరాజి బూడిది వీరయ్య బూడిది రాములు సుడిగెలి అంజయ్య కావటి కొమురయ్య మైనాల అశోక్ ఎండి యాకూబ్ పాషా ఇంగే నాగేష్ పెద్ది ఎల్లాగౌడ్ అప్పిడి నరసింహారెడ్డి గుమ్మడివెల్లి శ్రీనివాస్ భాషిపాక భాస్కర్ కాడబోయిన విక్రమ్ బాషిపాక ఎల్లయ్య ఈరెంటి యాదగిరి మాసంపల్లి భాస్కర్ కందుల కిట్టయ్య బూడిది సోమయ్య అడ్డూరి వెంకన్న పంగ కృష్ణ గువ్వల ఎల్లయ్య జేరిపోతుల కిష్టయ్య యూత్ అధ్యక్షుడు సుడిగాల నరేష్ పెద్ది భాను పెద్ది రేవన్ పెద్ది రంజిత్ కత్తుల పవన్ పెద్ది సందీప్ బెజగం సురేష్ ఇంజ అనిల్ గువ్వల శ్యామ్ బత్తేపు అనిల్ ఉప్పుల ఉప్పుల అనిల్ ఉప్పుల ప్రకాష్ పత్తేపురపు శేఖర్ ఉన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే కేంద్రాన్ని తనిఖీ చేసిన సిపిఓ సత్యనారాయణ రెడ్డి



పరకాల రూరల్ నవంబర్ 29 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే పత్రాలను గత వారం రోజుల నుండి ఆన్లైన్ చేయడం జరుగుచున్నది దారిలో భాగంగా నడి కూడ మండలంలోని 14 గ్రామాల సర్వే పత్రాల ఆన్లైన్ చేయు కేంద్రాన్ని సిపిఓ సత్యనారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్లైన్ చేయు విధానంలో తప్పులు లేకుండా చేయాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని. ఆపరేటర్స్ కు తగు సూచనలు ఇచ్చారు. ఆన్లైన్ కేంద్రం వద్ద మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ .మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి .మరియు సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు సర్వే అధికారులు కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### రైతు పండుగ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించండి

### రైతులను కోరిన మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న




కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండుగ కార్యక్రమం నిర్వహించను న్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తెలిపారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ... రైతు పండుగ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం నేడు మధ్యాహ్నం రెండు గంటల నుండి రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ప్రారంభమగునని తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై ప్రత్యక్ష కార్యక్రమం ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించడం జరుగుతుందనీ, రైతు సోదరులందరూ మన కేసముద్రం రైతు వేదిక యందు రైతు పండుగ ప్రత్యక్ష ప్రసారాన్ని వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించగలరని మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తెలిపారు.

### డిసెంబర్ 1 న సికింద్రాబాద్ లో జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

### మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్



గూడూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): డిసెంబర్ ఒకటవ తేదీన సికింద్రాబాద్ లో జరిగే మాలల సింహగర్జన కు మహబూబాబాద్ లోని 17 మండలాల నుండి భారీ ఎత్తున తరలివచ్చి మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని శుక్రవారం రోజున మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో తవ్వల జైపాల్, ఒగ్గుల విజయ్, నాగెల్లి వీరస్వామి,శ్రీను, మల్లా లక్ష్మీనారాయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

### -దీక్ష దివస్ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు



మహబూబాబాద్,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో దీక్ష దివస్ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పూల మాలవేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి భారాస అధినేత కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం ఆనాటి ఉద్యమ ఘట్టాల డాక్యుమెంటరీని కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా దీక్ష దివస్ ఇంచార్జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా 2009 నవంబర్ 29 న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్ష తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేసీఆర్ దీక్ష తో తెలంగాణపోరాటాన్ని ఏక తాటిపైకి తీసుకు రావడంతో కేంద్రం రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఆ చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ పార్టీ శ్రేణులకు వివరించి మీ గ్రామాలకు వెళ్లి ఈ వివరాలను గ్రామస్తులకు వివరించాలని కోరారు. ఈ దీక్ష దివస్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, బాణోత్ రవి కుమార్, యాకుబ్ రెడ్డి, మంగళంపల్లి శ్రీనివాస్, ఉద్యమ నాయకులు, మహబూబాబాద్ జిల్లా మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నేటి నుండే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన






### సన్నాహక సమావేశానికి హాజరైన డీఈవో రవీందర్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ (సూర్య): నేటి నుండి జరగబోయే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన సన్నాహక సమావేశమును మానుకోట జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. మన విద్యాశాఖ పేరుని నిలబెట్టే విధంగా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించా లని చెప్పారు. ఈ సైన్స్ ఫెయిర్ విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసుకున్నటువంటి కమిటీలు సైతం తమ తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించా లని తెలియజేశారు. అదేవిధంగా బాలికలకు సంబంధించి అకామిడేషన్ తగిన సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని జి సి ఈ ఓ విజయ కుమారి సూచించారు.జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రభుత్వ పరీక్షల సహాయ అధికారి మందుల శ్రీరాములు, ఫైనాన్స్ ఎకౌంట్స్ ఆఫీసర్ బుచ్చయ్య, ప్రధానోపాధ్యా యుల సంఘం అధ్యక్షులు లచ్చిరాం, డీసీఈబీ సెక్రెటరీ బాలాజీ, కో ఆర్డినేటర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అధికారులు తమ పనితీరుతో మండల అభివృద్ధికి తోడ్పడాలి

### -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



కొత్తగూడ, నవంబర్ 29 (మేజర్ న్యూస్ (సూర్య) అధికారులు తమ పనితీరుతో మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క అన్నారు.శుక్రవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లాలోని అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గంగారం, కొత్తగూడ మండలాల్లో ఉపాధి హామీ పనులపై పంచాయతీ రాజ్ రోడ్ల పరిస్థితి పై, విద్య, వైద్యం, కరెంటు సరఫరా పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండు మండలాలలోని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా సమీక్షలు నిర్వహించుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తెలెత్తకుండా టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలన్నారు.ఐ.టి.డి.ఏ.నిధుల ద్వారా లైబ్రరీ, కమ్యూనిటీ హాల్, నిర్మించుకోవాలని మండల్ కేంద్రంలో పెద్ద హాలు లా 50 లక్షలతో ఒక ఫంక్షన్ హాలును నిర్మించాలని అందులో విద్యార్థులకు,యువతకు నైపుణ్యాతా శిక్షణ కార్యక్రమాలు, అధికారిక సమావేశాలునిర్వహించుకునేల నిర్మాణం చేపట్టుటకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని అన్నారు. అంగన్వాడీకేంద్రాలనుఅధికారులు రోజువారీ తనిఖీ చేయాలన్నారు. పిల్లలకు శ్రేష్టమైన ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణీ లకు పంపిణీ చేసే వస్తువులకు నాణ్యతతో అందించాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు చెక్ డ్యాములు, చెరువుల పనుల యొక్క ఎస్టిమేషన్లను ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలన్నారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ప్రజలకు అందుబాటులోఉండాలన్నారు పని మీద ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు.వైద్య శాఖలో రెండు మండలాలకు సంబంధించిన ఖాళీల వివరాలు తెలపాలని, ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలనిఅన్నారు.సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గ్రామాలలో పర్యటించి ప్రజలకు వైద్య సేవలందించాలన్నారు. పాఠశాలలో,సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన ఆహారం అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను నిర్లక్ష్యం చేయరాదన్నారు. మండల ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు పనులలో నిర్లక్ష్యం వహించకుండా పూర్తి చేయాలని అన్నారు. ఈసమీక్షలోడి.ఆర్.డి.ఓ.మధుసూదన రాజు,.డి.పి.ఓ హరిప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ అజయ్ కుమార్, ఈ.ఈ విద్యాసాగర్, ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ నరేష్, గూడూరు ఏఫీఓ చంద్రశేఖర్, భారీ నీటిపారుదల శాఖ డిఈ చెన్నకేశవరెడ్డి,గంగారం ఎం.పి.డి.ఓఅప్పారావు,డి.హెచ్. ఎస్.ఓ మరియన్న, కొత్తగూడ ఎమ్మార్వో రమాదేవి, ఎంపిడిఓ రవీంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారిగుమ్మడిలక్ష్మీనారాయణ,పంచాయితీ రాజ్ ఏఈ యశ్వంత్,ఐకెపి ఏపిఎం గుల్లపల్లి శ్రీనివాస్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు కరుణ, సతీష్,చైతన్య, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుర్రపు ప్రసాద్



ధర్మసాగర్ నవంబర్ 29 (మేజర్ న్యూస్)తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధర్మసాగర్ మండల కేంద్రం చెందిన గుర్రం ప్రసాద్ ను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ఒక ప్రకటన లో తెలియ చేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షునిగా యువ నాయకునిగా ధర్మసాగర్ మండలంలో అందరి మండల పొందిన గుర్రపు ప్రసాద్ ను ఎంపిక చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ సందర్భంగా గుర్రప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కుల బాంధవుల పట్ల విశ్వాసం గల తన పై విశ్వాసముంచి పదవినిచ్చినందుకు కృతజ్ఞత తెలియజేశారు. రాష్ట్రంగా పద్మశాలి జాతి శ్రేయస్ కోసం వారి చైతన్య కోసం హక్కుల సాధన కోసం గురుదరమైన బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌ని కలిసిన తెలుగుదేశం నాయకులు



ధర్మసాగర్ నవంబర్ 29 (మేజర్ న్యూస్) హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ గా నూతనంగా ఎన్నికైన ప్రొఫెసర్ కాసింను ధర్మసాగర్ మండలం మలక్పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు బైరపాక ప్రభాకర్ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో విద్యార్థులకు సముచిత స్థానాన్ని కల్పించేందుకై ప్రొఫెసర్ కాశీం ద్వారా సాధ్యమవుతుందని ప్రభాకర్ కొనియాడారు. ఈ సందర్భంగా మాదిగ జాతికి చెందిన ప్రొఫెసర్ కాశీంను ప్రభాకర్ శాలువాతో సన్మానించి, అభినందించారు

## వరంగల్ మహా నగర పాలక సంస్థ పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్స్ అందజేసిన కార్పొరేటర్ జక్కుల



కాజీపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం, 62వ డివిజన్ మున్సిపల్ కార్యాలయంలో, వరంగల్ మహాపాలక సంస్థ పరిధిలోని ఉన్న అన్ని డివిజన్లకు సంబంధించిన పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్ డ్రెస్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగింది, 62వ డివిజన్ కి సంబంధించిన పారిశుద్ధ కార్మికులకు డ్రెస్ కోడ్ సిస్టంను స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ చేతుల మీదుగా కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల కోసం ప్రతిరోజు రోడ్లు కూడడం డ్రైనేజీ శుభ్రం చేయడం లాంటివి నిరంతరం బాధ్యతలను నిర్వహిస్తున్న పరిశుద్ధ కార్మికులను అభినందించారు, అలాగే మీకు అందవలసిన సీజనల్ కిట్లు కూడా సకాలంలో అందేలా అధికారులతో మాట్లాడతానని, అలాగే నా తరపున నా వంతు సహాయ సహకారాలు కూడా ఎప్పటికీ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, బొంద్యాల్, కరుణాకర్, బొడ్డు రామకృష్ణ, జవాన్లు సుశీల్, వర్ధన్, సానిటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎం.ఐ.టి వరంగల్ 22వ స్నాతకోత్సవం




కాజీపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ వరంగల్ 22వ వార్షికోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో జరగనున్నాయి. డాక్టర్ సమీర్ వి కామత్ సెక్రటరీ డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ (ఆర్%డ%డి) మరియు చైర్మన్, డి.ఆర్.డి.ఓ%జీ% 22వ కాన్వకేషన్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఏ ఎల్ సి మరియు ఆడిటోరియంలో కాన్వకేషన్ నిర్వహించబడుతుంది. ముఖ్య అతిథి, డైరెక్టర్ మరియు చైర్‌పర్సన్, బోర్డు సభ్యులు, రిజిస్ట్రార్ మరియు ఇన్‌స్టిట్యూట్ సెనేటర్‌లతో కూడిన అకడమిక్ ప్రోసెషన్ ఈ కార్యక్రమానికి విచ్చేస్తుంది. డాక్టర్ కామత్ డి.ఆర్.డి.ఓ లో అపారమైన అనుభవం ఉన్న ప్రతిభావంతుడైన శాస్త్రవేత్త. అధునాతన లైట్ వెయిట్ టార్పెడో, యాంటీ-టార్పెడో డెకోయ్ సిస్టమ్స్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్, ఓడల కోసం అధునాతన హల్ మౌంటెడ్ మరియు టోవ్డ్ అర్రే సోనార్లు మరియు జలాంతర్గాముల కోసం ఇంధన కణాల ఆధారిత ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ సిస్టమ్స్ వంటి నావికా వ్యవస్థల అభివృద్ధికి తను నాయకత్వం వహించారు. తన అంతర్దృష్టులు మరియు అనుభవాలు మా గ్రాడ్యుయేండ్‌లకు అమూల్యమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి మరియు తరువాతి తరం నాయకులు మరియు ఆలోచనాపరులకు స్ఫూర్తినిచ్చే ప్రేరణ మరియు జ్ఞానానికి మూలంగా ఉంటాయి. ఈ కాన్వొకేషన్‌లో మొత్తం 1875 అభ్యర్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తారు. వీరిలో 147 మంది పిహెచ్‌డి., 539 మంది 154 మంది 22 మంది మరియు 55 మంది డిగ్రీ గ్రహీతలు, 949 మంది డిగ్రీ అవార్డు గ్రహీతలు, మరియు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా నిష్క్రమణ విధానంలో మరో 9 డిగ్రీలు ఉన్నారు. ఇంజినీరింగ్‌లోని ప్రతి బ్రాంచ్‌లో, బి.టెక్ క్లాస్‌లో టాపర్‌కి రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ మరియు మొత్తం టాపర్‌కు ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం కాన్వొకేషన్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌కి చెందిన మంజిమా కర్మాకర్ ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకోనున్నారు. మొదటి సారి, ఈ సంవత్సరం ఎక్సలెన్స్ అవార్డులు టాపర్ మరియు ఉత్తమ థీసిస్‌కు ఇవ్వబడ్డాయి. మనీషా వర్షినీ, ఎంసిఏ, అన్ని ప్రోగ్రామ్‌లలో టాపర్‌గా నిలిచి బంగారు పతకాన్ని అందుకుంటారు. అరుణ్ కుమార్, కెమిస్ట్రీ, ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్‌కి రోల్ ఆఫ్ ఆనర్‌ను అందుకుంటారు. ఎన్‌ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబుధి సమక్షంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కామత్ నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడం గమనార్హం. రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ విజేతలు 1) జగ్యసి నవీన్ కమలేష్, సివిల్ ఇంజనీరింగ్, 2) మంజిమా కర్మాకర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, 3) అనిమేష్ కుమార్ మెకానికల్ ఇంజనీరింగ్, 4) కోడూరు శ్రీ చరణ్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, 5) యల్లా ప్రతీక్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్, 6) శ్రీనివాస్ హేమన్ ధర్మవరం, కెమికల్ ఇంజనీరింగ్, 7) రాళ్లపల్లె కుమార్ చౌదరి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, 8) సంతోష్ జి, బయోటెక్నాలజీ. రోల్ ఆఫ్ హానర్ గోల్డ్ మెడల్ విజేతలు: మనీషా వర్ష్నీ,(కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్). అరుణ్ కుమార్, కెమిస్ట్రీ. విజయం సాధించారు

# నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్



### జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య:వరదలు వచ్చినప్పుడు గానీ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఎవరైనా నీటిలో మునిగినప్పుడు ఎలా కాపాడాల నే విషయంపై పౌరులందరికీ అవగాహన కల్పించామని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు.శు క్రవారం హనుమకొండలోని వడ్డేపల్లి చెరువు దగ్గర ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పౌరులను ఎలా కాపాడాలనే విషయంపై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించింది.ఈ మాక్ డ్రిల్ లో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, మునిసిపల్ డి ఆర్ ఎఫ్ బృందాలు వారి శాఖల ద్వారా ఏవైనా విపత్తులు సంభవించినప్పుడు సామాన్య ప్రజలను ఎలా కాపాడాలనే విషయంపై అందరికీ అవగాహన కల్పించాలని అన్నారు.విపత్తుల సంభవించినప్పుడు ప్రజలు తమంతట తామే రక్షించుకునే




విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి అప్పయ్య,జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, అగ్నిమాపక శాఖ అధికారి జయపాల్ రెడ్డి, జి డబ్ల్యూఎంసి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర స్వప్నం కోసమే దీక్ష దివాస్ కొత్తగూడ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు యాదవ్



కొత్తగూడ నవంబర్ 29 (మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం కోసమే దీక్ష దివాస్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ అన్నారు. శుక్రవారంరోజున మండల కేంద్రం లో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలను తెగించిఅనాడు కెసిఆర్ తెలంగాణ స్వరాష్ట్రము సిద్దించాలని దీక్ష చేపట్టారని అన్నారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు, మేధావులకు స్వరాష్ట్రము కోసం ఉద్యమం లో ఆదర్శం అయ్యాడని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఢిల్లీ లో మహా యుద్ధమే చేసాడని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ను సాధించిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి బానోత్,నెహ్రూనాయక్,గంగారం మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య. మాజీ ఎంపీటీసీ నానుబోతుల స్వప్న లింగన్న. మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. బానోత్ వీరన్న.గోగ్గల లక్షమయ్య.పార్టీ సినియర్ నాయకులు బొల్లు రవి. చెన్నూరి వెంకన్న. బాలకొమురయ్య. వెంకటనారాయణ చారీ. కొమ్మన బోయిన, మల్లయ్య, ఆవుల రమేష్. పడాల నాగేశ్వరావు. ఈర్ప సాంబయ్య. చెన్నూరు దేవేందర్. తాళ్ల రవి. జనగం రవి.రెడ్యానాయక్.తదితరులు పాలుగోన్నారు.

## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




కాజీపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) మహిళా ఆర్థికభివృద్ధికి ఈ పథకం గొప్ప అవకాశం. ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం మహిళ శక్తి క్యాంటీన్ ను ఖాజీపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ శ్రీమతి అశ్విని తనాజీ వాకాడే, వరంగల్ అడిషనల్ కమీషనర్ రవీందర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మహిళలతో కాసేపు, సరదాగా ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు రూ. 500లకే వంట గ్యాస్, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో దిగ్విజయంగా కొనసాగుతోంది. మహిళల మౌళిక వసతుల కల్పనలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న , 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ అబ్బుభాకర్ , కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి %ఎం% అంక్కూస్, 47 వ డివిజన్ అధ్యక్షులు అస్గర్, ఇప్ప శ్రీకాంత్, పసునూరి మనోహర్, దొంగల కుమార్, భరత్, ఆర్.పి లు ప్రజా ప్రతినిధులు, భైరబోయిన రమేష్, కట్కూరి ప్రశాంత్, తదూరి ప్రశాంత్, బొంద్యాల, కాయిత రాజు, ముప్పిడి శ్రీనివాస్, పక సురేష్, పాక రాజేష్, భైరబోయిన అశోక్, ఓజ్జా కరుణాకర్, బొడ్డు రాము, మరియు పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు , పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపో నందు కార్తీక మాస వనభోజనాలు









మహబూబాబాద్,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపో నందు టీజీఎస్ ఆర్టీసీ సంస్థ విసి అండ్ ఎండిహొసజ్జనార్ ఆదేశాల మేరకు కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా డిపో నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉద్యోగస్తుల జీవిత భాగస్వాములు, ఉద్యోగస్తులు పాల్గొని విందు ఆరగించి, డిపో నందు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు, ఆటల పోటీల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శివప్రసాద్ మాట్లాడుతూ విసి అండ్ ఎండి సజ్జనార్ ఆదేశం మీద ఈ కార్యక్రమం ఉద్యోగస్తుల జీవిత భాగస్వాములకు కూడా రిక్రియేషన్ కొరకు కార్తీక మాస వనభోజనాలు నిర్వహించడం జరిగిందని ఇట్టి కార్యక్రమంలో అందరూ పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ



కార్యక్రమంలో సూపర్డెంట్హాశ్రీమన్నారాయణ, శ్రీనివాస్, పాపిరెడ్డి ,సెక్యూరిటీ హెడ్గాట్ సత్యనారాయణ ,ఆఫీస్ సిబ్బంది ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా





## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వినతి పత్రం అందజేసిన అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు ఘనంగా చేనేత కండువాతో సన్మానం

హనుమకొండ, నవంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య,హనుమకొండ యూనివర్సిటీ క్రాస్ జంక్షన్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. యూనివర్సిటీ జంక్షన్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బాపూజి విగ్రహ ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు చొరవ చూపాలని, వచ్చే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాల లోపు నిర్మాణం పూర్తయేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పెద్దలు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేసి, చేనేత కండువాతో ఘనంగా సన్మానించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవ చూపుతానని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శులు వైద్యం రాజగోపాల్, తవుటం రవీందర్, ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణు గోపాల్, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, కార్యదర్శి గైని సత్యనారాయణ, సత్కూరి సంతోష్ పాల్గొన్నారు.

## గణితం ప్రతి వ్యక్తికి దయనందిన జీవితంలో చాలా అవసరం: మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్ రెడ్డి



బచ్చన్నపేట నవంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య) మండల కేంద్రములోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం బచ్చన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణిత టాలెంట్ టెస్ట్ కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. గణితం ప్రతి వ్యక్తికి దయనందిన జీవితంలో చాలా అవసరమని అలాంటి గణితాన్ని విద్యార్థిని, విద్యార్థులు చక్కగా నేర్చుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి మాట్లాడుతూ తల్లి గర్భం నుండి మొదలుకొని చనిపోయేంతవరకు ప్రతిదానికి ఒక లెక్క ఉంటుందని అన్నింటికీ లెక్కలే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి బహుమతుల ను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ డాక్టర్ కల్నల్ డా.సి. నరేందర్ రెడ్డి అందించారు. విజేతలుగా ప్రథమ బహుమతి సుప్రియ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొన్నే, కావ్య తెలంగాణ మోడల్ స్కూల్ బచ్చన్నపేట ద్వితీయ బహుమతి రక్షిత పోచన్నపేట మరియు శ్రావణి కేజీబీవీ బచ్చన్నపేట, తృతీయ బహుమతి కావ్య కట్కూరు మరియు వైష్ణవి మోడల్ స్కూల్ బచ్చన్నపేట ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధి గొట్టె కనకయ్య మరియు గణితఫోరం మండల అధ్యక్షులు గడ్డోజు విష్ణుకుమార్ ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన గణిత ఉపాధ్యాయులు రఘుమూర్తి,రత్నం శ్రీనివాస్ ఓ.స్. రాజు,సతీష్, సత్యనారాయణ, తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



బచ్చన్నపేట నవంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య) బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో ముచ్చంతల సత్తెమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించారు. వారికి మనోధైర్యం చెప్పి కుటుంబానికి ఎల్లవేళలాతోడుంటానని చెప్పి వారికి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉమ్మెత్త అనంతరెడ్డి వంచ లింగారెడ్డి చల్ల మైపాల్ రెడ్డి చెరుకు కృష్ణారెడ్డి ఓరుగంటి ఐలయ్య పుప్పాల మహేష్ కర్రె సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కు కదిలిన బి ఆర్ ఎస్ నాయకులు.



బచ్చన్నపేట నవంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య) దీక్ష దివసం పురస్కరించుకొని మండలంలోని బిఆర్ ఎస్ నాయకులు ముందుగా చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జనగామకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమములో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఇరి రమణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మండల పార్టీ అధ్యక్షులు చంద్ర రెడ్డి, నాయకులు కానుగంటి చందు, గంధ మల్ల నరేందర్, దుడల కనకయ్య, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులుపాల్గొన్నారు

# హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను ప్రతి భారతీయుడు వ్యతిరేకించాలి





### శంతన్ రామరాజు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.

మహబూబాబాద్,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక వేణుగోపాలస్వామీ, అయ్యప్ప స్వామీ దేవాలయ ప్రాంగణం నందు బంగ్లాదేశ్ లో మైనార్టీలపై జరుగుతున్న దాడికి నిరసనగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహబూబాబాద్ అధ్యక్షులు సింగని అశోక్ స్వామి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ బంగ్లాదేశ్ ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ అప్రజాస్వామికమని, మనదేశం ఇరుగుపొరుగు దేశాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోందన్నారు. భారత అనుకూల షేఖ్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత బంగ్లాదేశ్ లో హిందువులపై, ఆలయాలపై దాడులు పెరగడం దారుణమన్నారు. ప్రపంచానికి కృష్ణతత్వాన్ని బోదిస్తూ కొన్ని కోట్లమందికి అన్నం పెడుతూ, విపత్తుల సమయంలో ప్రజలకూ ప్రభుత్వాలకు అపన్నహస్తం అందిస్తున్న ఇస్కాన్ సంస్థపై కక్ష కట్టడం సరైంది కాదన్నారు. ప్రేమతత్వాన్ని బోధించే ఇస్కాన్ సంస్థపై దేశ ద్రోహం కేసుపెట్టి సంస్థ ప్రతినిధి చిన్మయ్ క్రిష్ణదాస్ ను అరెస్ట్ చెయ్యడం హిందూ మైనార్టీలపై బంగ్లా ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని తెలియజేస్తోందన్నారు. నిత్యం మనపై బురద జల్లే పాకిస్థాన్ తో పాటు ప్రపంచ వ్యాప్తంగా 150కి పైగా దేశాలలో ఇస్కాన్ సేవలందిస్తోందన్నారు. అమెరికా, చైనా కుట్రలకు బంగ్లాదేశ్ పావుగా మారిందనే విషయాన్ని అక్కడి పాలకులు గుర్తించక పోవడం దురదృష్టకరమన్నారు. ప్రధాని మహ్మద్ యూనిస్ చర్యలు హిందువుల పట్ల షాపాలుగా మారాయని విచారం వ్యక్తం చేశారు. బంగ్లా పరిణామాలను అంచనా వెయ్యడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందన్నారు. కనీసం ఐక్యరాజ్యసమితి అయినా జోక్యం చేసుకుని బంగ్లా మైనార్టీ హిందువులను, బంగ్లా భవిష్యత్తును కాపాడాలన్నారు. అదేవిధంగా కెనెడాలోని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం భారత వేర్పాటువాద శక్తులకు అండగా నిలుస్తోందని ఆగ్రహం వెళ్లగక్కారు. అక్కడి హిందువులు, ఆలయాలపై ఖలిస్తానీ మద్దతు దారులతో దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్యని అన్నారు. మోడీ సర్కార్ విదేశాంగ విధానంలో అవలంబిస్తున్న కొన్ని పద్ధతులను వ్యతిరేకించే శక్తులు అంతిమంగా సనాతన ధర్మాన్ని లక్ష్యంగా మార్చుకోవడం పట్ల ఆందోళన వెలుబుచ్చారు. ఏదేమైనా ప్రపంచ వ్యాప్తంగా హిందూ సమాజంపై జరుగుతున్న దాడిని ప్రతి భారతీయుడు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నలమాస విక్రం గౌడ్, గంద్రాతి మల్లేష్, బయ్య రామకృష్ణ, కొండి సాయికిరణ్ నేత, అయోధ్య శ్రీనివాస్, రమేష్, పుచ్చ బాలక్రిష్ణ, కిరణ్ తేజ్, శ్రీనివాస్ లతో పాటు అయ్యప్పస్వామి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యత కలిగి ఉండాలి



### జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్

స్టేషన్ ఘనపూర్, నవంబర్29,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట తీరును పరిశీలించి అనంతరం మండల విద్యా వనరుల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో వంటను నిర్వహించాలన్నారు. అలాగే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పదవ తరగతిలో రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉండేలా విద్యార్థులకు బోధన నిర్వహించాలని సూచించారు. జిల్లా కార్యాలయం నుండి అడిగే వివిధ రకాల డేటాని సకాలంలో మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది పంపించాలని తెలియజేశారు. జనగాం జిల్లా విద్య శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా స్టేషన్ ఘనపూర్ కు విచ్చేసినందున మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య , ఎంఆర్సి సిబ్బంది డిఈవో ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ కుమార్, జిల్లా విద్యాశాఖ ఏపీవో శ్రీధర్, ఉపాధ్యాయులు సదామోహన్, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, రమేష్,సునీత, లవన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల క్షేత్ర పరిశీలన



పర్వతగిరి (నవంబర్ 29) సూర్య న్యూస్ వరంగల్ జిల్లా పర్వతగిరి పీఎస్ స్కూల్లో 4,5వ తరగతి స్టూడెంట్లను ఉపాధ్యాయ బృందం శుక్రవారం పంటల క్షేత్ర పరిశీలనకు తీసుకువెళ్లారు. కూరగాయల పంటలు, పామాయిల్ తోట, మొక్కజొన్న, పసుపు పంట, కంది పంటలను చూపించి వాటి గురించి వివరించారు. డ్రిప్ సిస్టం, మల్చింగ్ విధానం గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్వెంకటరమణారెడ్డి, టీచర్లు లలితా దేవి, సుభాషిని, రామస్వామి, నవీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు వినతి పత్రాన్ని అందజేసిన ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు



కొత్తగూడ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ను ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయుటకైచొరవచూపాలనీ,గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ తరపున వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి సీతక్క వెంటనే స్పందించి సర్వీస్ రెగ్యులర్ చేయిస్తానని హామీఇచ్చారు.అనంతరం2024 డి ఎస్ సి ద్వారా నియకమైన ఎం పి పి ఎస్ పులసంవారీ గుంపు లో విధులు నిర్వర్తిస్తూ ఒక నెల వేతనం కూడా తీసుకోకుండానే రోడ్ యాక్సిడెంట్ లో ప్రాణాలు కోల్పోయిన సంద్ర ఉపెందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని మంత్రిసీతక్కనువేడుకున్నారు ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ టి యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాసం వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుగులోత్ శంకర్ నాయక్, ఉప అధ్యక్షులు పూణేం పూర్ణచంద్రరావు ,కార్యదర్శులు సుంఛసారయ్య ,గుగులోతు రాజేందర్ లు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ కి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 29, మేజర్ న్యూస్(సూర్య):ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ ని మరియు వాయనాడు ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రియాంక గాంధీని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

# మంత్రి సీతక్కకు వినతి పత్రాన్ని అందజేసిన ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న



కొత్తగూడ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విజయోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ను మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బానోత్ వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల లో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల అడ్మిషన్స్ గణనీయంగా పెరగడంతో విద్యార్థులు క్లాస్ రూమ్లలో కూర్చోవడానికి డ్యూయల్ డెస్క్ బెంచీల కొరత ఉందని వినతి పత్రాన్ని అందజేశారు మంత్రి సీతక్క వెంటనే స్పందించి విద్యార్థులకు కావలసిన డ్యూయల్ డెస్క్ బెంచీల ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కొర్ర పడతయ్య పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి బోనాల పండుగ





### ఇల్లందలో కన్నుల పండుగగా ముదిరాజ్ ల బోనాలు

వర్ధన్నపేట.నవంబర్29(మేజర్ న్యూస్ సూర్య)కార్తీక మాసంలో శ్రీ ఎల్లమ్మతల్లి బోనాల పండుగను ముదిరాజ్ లు అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి జరుపుకున్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ముదిరాజ్ కుల సభ్యులందరూ కలసి శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కులపెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, కొండ ఉప్పలయ్య, పిట్టల కుమారస్వామి, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి మాట్లాడుతూ.... మా ఊరు ప్రజలు, మా సంఘ సభ్యులు ఆ తల్లి దయతో చల్లని చూపులతో అందరం క్షేమంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. గత నాలుగు సంవత్సరాల కిందట అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టి, ప్రతి సంవత్సరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు సుభాష్, భీమరాజు, నాగయ్య, కొమురయ్య, భిక్షపతి, బాబు, నాగరాజు, సుధాకర్, సదానందం, శ్రీనివాస్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర గతినే మార్చిన కేసీఆర్ ఆమరణ దీక్ష



### దీక్షా దివస్ సంబరాలకు భారీ బైక్ ర్యాలీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల నవంబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య):మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకత్వంలో దాదాపు 500 బైక్ లతో జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భారీ బైక్ ర్యాలీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పార్టీ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు వారు మాట్లాడుతూ తెలంగాణ దీక్ష దివస్ 2009లో తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసిఆర్ దీక్షా అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ఇమేజ్ తెలంగాణ సమాజంలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిందని ఈ నేపథ్యంలో తెలంగాణ వాసులకు నవంబర్ 29 ప్రత్యేకం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగిన నవంబర్ 29 న బీఆర్ఎస్ దీక్షా దివస్‌గా పాటిస్తోందని గత 14 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇక నేటితో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి 15 ఏళు ్ళ పూర్తి కావొస్తోందని ఈ సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలో దీక్షా దివస్‌ను బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్లాన్ చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్ సంబరాలకు రెడీ అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ నాయకులు కూతాటి నరసింహులు కోతి ప్రవీణ్ తీగల సత్తయ్య శీల తిరుమలేష్ యండి కాశీం బండి నరసింహులు గండిపల్లి యాకయ్య భాషిపాక అబ్బయ్య గేమా నాయక్ తోటకూరి కిష్టయ్య గడ్డం రాజు పైండ్ల రవి బస్వ వెంకన్న మాచర్ల బాబు మేకల సంపత్ భూక్య మంగ్యా నాయక్ తీగల యాదగిరి యండి యాకూబ్ పాషా తోటకూరి రాంచంద్రు గోడిశాల మల్లేష్ ఆలకుంట్ల వెంకన్న చింత యాదగిరి మేడ రాంనర్సయ్య భాషిపాక అంజయ్య రెడ్డిరాజుల అబ్బసాయిలు కొండయ్య సంపత్ బూడిద ప్రశాంత్ గుండె రమేష్ గాదరి శ్రీకాంత్ నలుగూరి పరుశరాములు పానుగంటి కృష్ణ ఉప్పుల సామ్రాట్ జోగు ప్రదీప్ జోగు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద నిరుపేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి**

తొర్రూర్ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరకాలం పూర్తి చేసుకునే సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగ మహాసభను వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజులను సంకల్పంతో రైతులు పండించిన ప్రతి గింజలు కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నకు దాన్ని క్వింటాకు 500 రూపాయల బోనసిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిటుబాటు ధర అయ్యాక బోనస్ ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తానని చెప్పి కేసీఆర్ ఇవ్వలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతుకు పెద్దపీడ వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు....

# నేడు రైతు పండుగ మహాసభను విజయవంతం చేయాలి



**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి**

తొర్రూర్ నవంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరకాలం పూర్తి చేసుకునే సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగ మహాసభను వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజులను సంకల్పంతో రైతులు పండించిన ప్రతి గింజలు కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నకు దాన్ని క్వింటాకు 500 రూపాయల బోనసిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిటుబాటు ధర అయ్యాక బోనస్ ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తానని చెప్పి కేసీఆర్ ఇవ్వలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతుకు పెద్దపీడ వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.